VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం

* * Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 55] విజయవాడ 19—5—1966 గురువారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

కుష్ఠు సమస్త మేహ వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మా లెప్సిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథేరఘురామగుప్త
అమర జ్యోతి పాడక్ట్స్ మాచాపురం. కర్నూలు జిల్లా.

సరిహద్దు రాష్ట్రాలు, ప్రాంతాలలో రక్షణచట్టం వినియోగం

లోక్‌సభలో హోంమంత్రి నందా ప్రకటన

న్యూఢిల్లీ, మే 18

దేశరక్షణ నిబంధనలు ఇప్పుడే సవరించబడు తున్నాయని నేడు హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా లోక్‌సభలో ప్రకటించారు. దేశరక్షణ చట్టం సవరణ జరిగే వరకూ సరిహద్దు రాష్ట్రాలలోనూ ప్రాంతాలలోనూతప్ప మిగతా అన్నిచోట్లా ఆనిబంధనల క్రింద కేంద్రప్రభుత్వానికి పరిమిత అవసరాలకు మాత్రమే అధికారాలు పరిమితమయి వుంటాయన్నారు.

తాను ప్రతిపాదిస్తున్న విధంగా దేశరక్షణ చట్టమూ, నిబంధనలూ యొక్క వుపయోగం పరిమితం చేయబడినప్పుడు ఆ మేరకు ప్రాథమిక హక్కుల పునరుద్ధరణ జరుగుతుంది. వానిని అమలు జరిపించుకొనేటందుకు కోర్టుకు వెళ్ళే అధికారం లభిస్తుంది - అన్నారు, ఆయన.

ఒక్క అస్సాము, నాగభూమి, మణిపూర్ త్రిపుర, జమ్మూ-కాశ్మీర్‌లలోగాక మిగతా అన్ని రాష్ట్రాలలోనూ దీనెన్నడుకు, వ్యక్తులపై చర్యలకు సంబంధించిన దేశ రక్షణ నిబంధనల అధికారాలు వెంటనే కేంద్రాధీనంలోకి, తీసుకోబడుతున్నాయన్నారు.

"దేశరక్షణ చట్టాన్ని సవరించే టందుకు బిల్లు తయారుగా వుంది. దానిని ప్రవేశపెట్టేముందు సాధ్యమైనంత హెచ్చు మంది సభ్యుల దృక్పథాలను దానిలో చొప్పించి సవరించే టందుకుప్రయత్నం జరుగుతోంది అందుచేత ఈ సమావేశంలో దానిని ప్రభుత్వం ప్రవేశపెట్టలేక పోయింది అయితే ఈ లోపున తీసుకొన్న నిర్ణయాలను అమలుజరిపే టందుకు దేశరక్షణ నిబంధనలను సవరించే టందుకు ప్రయత్నం జరుగుతూంది.

"మేము భారత రక్షణ చట్టంలో తీసుకురాదలచిన సవరణల ఫలితాలు ఈ విధంగా వుంటాయి.

1. నేను పైన పేర్కొన్న ప్రాంతాలలోనూ, రాష్ట్రాలలోనూ దేశ రక్షణ చట్టమూ నిబంధనలూ అమలులో వుంటాయి.

2. మిగిలిన దేశంలో ఆ చట్టాన్నీ, నిబంధనలనూ అమలుజరిపే అధికారం కేంద్ర ప్రభుత్వానికే వుంటాయి. ఆ అధికారంకూడా పరిమితంగానే వుంటుంది. (అ) పైనచెప్పిన సరిహద్దులోని రాష్ట్రాలా, ప్రాంతాలా అవసరాలకు సంబంధించిన కొన్ని పనుల కోసమూ, (ఆ) బాహ్య రక్షణ కోసమూ, (ఇ) మరికొన్ని రక్షణావసరాల కోసమూ అంటే శత్రువుల ఏజంటూ గూఢచారులూ పై దుర్యతీసుకొనేందుకు శత్రు భూభాగాల నుంచీ వారు అక్రమించిన భాగాలనుంచీ వచ్చీ పోయే ప్రజల రాకపోకలను కంట్రోలు చేసేటందుకు రక్షణ విషయాలను గురించిన నివేదికల ప్రచురణను, శత్రువులతోనూ, శత్రువుల కంపెనీలతోనూ వ్యాపారాన్ని కంట్రోలు చేసేందుకు (శత్రువు యొక్క, శత్రుప్రాంతంలోనూ, శత్రు ఆక్రమిత ప్రాంతంలోనూ నివసిస్తూవున్న, వ్యాపారం సాగిస్తున్న వారి యొక్క ఆస్తులను స్వాధీనంలో వుంచుకోవడం దీనిలోనిదే)

అరకొర నిర్ణయాలని ప్రతిపక్షాల విమర్శ

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ నందా ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ అది అరకొర నిర్ణయాలనీ. అత్యవసర స్థితిని కొనసాగించవలసిన అవసరం ఇప్పుడేమీ లేదనీ అన్నారు.

రాజ్యసభలో హోంమంత్రి ప్రకటనపై ఎవ్వరూ ఏమీ వ్యాఖ్యానించలేదు.

ధాన్యం రిక్విజిషన్ ఉత్తర్వు చెల్లరాదని హైకోర్టులో రిట్

హైదరాబాద్, మే 17

ఆంధ్ర ప్రభుత్వపు ధాన్యం, బియ్యం నిల్వల రిక్విజిషన్ ఉత్తర్వు (1964) రాజ్యాంగ విరుద్ధమని సవాలుచేస్తూ బాపట్ల తాలూకాకు చెందిన రైతు ఒకరు పెట్టిన రిట్‌పిటిషన్‌ను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు దళపు పచ్చుచున్నది.

ప్రభుత్వ ఉత్తర్వు రాజ్యాంగంలోని 31 వ నిబంధనకు విరుద్ధమని అర్జీదారు పేర్కొన్నారు.

ప్రత్యేక చట్టం లేకుండా ఒకరి ఆస్తిని కంట్రోలు ధరకు అమ్మమని వత్తిడి చేసే హక్కు ప్రభుత్వానికి లేదని, 31 వ నిబంధన క్రింద మార్కెట్ ధరకు తన ఆస్తిని అమ్ముదునే హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం గ్యారంటి చేసిందని అర్జీదారు పేర్కొన్నారు.

ఒకవేళ ప్రభుత్వం నిర్బంధంగా ఒక పౌరుని ఆస్తిని తీసుకోదలచితే అందుకు పూర్తిపరిహారం చెల్లించాలనీ లేక పరిహారం చెల్లించడానికి నిర్దిష్టమయిన నిబంధనలయినా కనీసం ఉండాలని అన్నారు.

లోక్‌సభ సమావేశం నిరవధికంగా వాయిదా

న్యూఢిల్లీ, మే 18

లోక్‌సభ బడ్జెట్ సమావేశం పూర్తికావటంతో సభ నిరవధికంగా ఈరోజు వాయిదా పడింది.

ఈ సమావేశం సుదీర్ఘకాలం జరిగిందని సభను వాయిదావేస్తూ స్పీకర్ అన్నారు.

జులై చివరివారంలో లోక్‌సభ పునరుత్థాన సమావేశం ప్రారంభం కావచ్చు.

ఈ రోజు నిరవధికంగా వాయిదా పడబోతున్న రాజ్యసభ సమావేశం రేపు(19 వ తేదీ) కూడా జరుగుతుందని సభాధ్యక్షులు శ్రీ జాకీర్ హుస్సేన్ ప్రకటించారు.

కేదారేశ్వరపేటలో పాఠశాల అగ్నికి ఆహుతి

విజయవాడ, మే 18

విజయవాడ కేదారేశ్వరపేటలో యీరోజు 10 గంటల ప్రాంతాన జరిగిన అగ్ని ప్రమాదంలో పాఠశాల ఆహుతి అయింది. (వి.వి.)

శాసన మండలికి కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు ప్రకటన

న్యూఢిల్లీ, మే 17

ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి స్థానిక సంస్థల నియోజకవర్గాల నుంచి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా ఈ క్రిందివారిని పార్లమెంటరీ పార్టీ నిశ్చయించింది.

మే 21 వ తేదీ నామినేషన్లకు ఆఖరి గడువు.

తూర్పు గోదావరిజిల్లాకు శ్రీయుతులు ఆర్. రామలింగరాజు, యు. యస్. మూర్తి. పశ్చిమ గోదావరిజిల్లాకు వి. శేషారావు టి. వి. రావు. కర్నూలుజిల్లాకు యస్. వేగ్. సి. రంగారెడ్డి లేక మద్దూరి సుబ్బారెడ్డి. అనంతపురానికి జి. నాగభూషణం. కడపజిల్లాకు ఎ. చెన్నారెడ్డి.

దువ్వూరు పంచాయితీ అధ్యక్షుని హత్య

హైదరాబాద్, మే 18

కడప జిల్లా దువ్వూరు పంచాయితీబోర్డు అధ్యక్షుడ్డి ప్రొద్దుటూరు నుంచి దువ్వూరుకు బస్‌లో వెళుతుండగా అయనను పొడిచి హత్య చేసినట్టు ఈ రోజు యిక్కడికి వార్త అందింది.

ఈ దుర్ఘటన మొన్న జరిగింది.

ప్రొద్దుటూరుకు ఆఫీసు పనిమీద వెళ్ళి తిరిగి దువ్వూరు బస్‌లో వస్తుండగా సుమారు 15 మంది కత్తులతో ఈ దాడి చేశారని పి. టి. ఐ. విలేకరి రాస్తున్నాడు.

పంచాయతీ అధ్యక్షునితో పాటు బస్‌లో ప్రయాణంచేస్తున్న మరో యిద్దరికి కూడా గాయాలు తగిలాయనీ, వారిని ఆస్పత్రిలో చేర్చారని తెలుస్తున్నది.

ఇందిరాగాంధీతో సాదిక్ చర్చలు

న్యూఢిల్లీ, మే 18

కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. యమ్ సాదిక్ ఈరోజు ప్రధాని ఇందిరా గాంధీని కలుసుకొని తమ రాష్ట్ర పరిస్థితిని గురించి వివరించారు.

బరాముల్లాలో తనపై జరిగిన హత్యా ప్రయత్నాన్ని గురించికూడా ఆయన తెలిపారు, సుమారు 20 నిముషాల సేపు ఇరువురి మధ్య సంభాషణలు జరిగాయి.

కేంద్ర యిరిగేషన్ మంత్రి ఫక్రుద్దీన్, పలువురు పార్లమెంటు సభ్యులు సాదిక్‌ను ఈ రోజు కలుసుకొని, ఆయనను అభినందించారు.

విద్యామంత్రి చాగ్లా, బెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు, శ్రీమతి ఆర్. కె. నెహ్రూలు సాదిక్‌కు అభినందన సందేశాలు పంపారు.

ఇటీవల పోర్ బలసంధిని యీదిన శ్రీ మిహిర్‌సేన్ 16 వ తేదీన న్యూఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకున్నారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 18

ఈ రోజు మధ్యాహ్నం 3-00 గంటలకు విజయవాడలో ఉష్ణోగ్రత 115 ఫారిన్ హీట్ డిగ్రీలు ఉంది

త్వరలో కొత్త వైస్-ఛాన్సలర్ల నియామకం

హైదరాబాద్, మే 18

రాష్ట్రాలలోని మూడు విశ్వవిద్యాలయాలకు ఈ విద్యా సంవత్సరం లోగానే కొత్త వైస్-ఛాన్సలర్లను నియమించడం జరగవచ్చునని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రోజు పత్రికలవారికి తెలియచేశారు.

యూనివర్శిటీల సవరణ చట్టాలకు గవర్నర్ ఆమోదం లభించిందని, చట్టం ఎప్పటినుంచి అమలులోకి వచ్చేదీ ప్రభుత్వం త్వరలోనే ఒక తేదీని నిర్ణయించగలదని ఆయన అన్నారు.

చట్టం అమలులోకి వచ్చిన 90 రోజుల లోగా, యూనివర్శిటీలకు కొత్త వైస్ ఛాన్సలర్లను నియమించవలసివుంది.

మద్రాసుకుఅమెరికా గోధుమలతో ఓడ

మద్రాసు, మే 18

అమెరికా నున్నల గోధుమలతో అమెరికా నుంచి నేడొక ఓడ మద్రాసు రేవుకు చేరింది.

దక్షిణాది రేవుకు ఇంతపెద్ద ఓడరావటం ఇదే మొదలు.

హార్బర్‌లోకి రావటానికి నీటిలోతు చాలనందున బోర్డుకు మైలు దూరంలో ఈ ఓడను నిలిపారు.

ఈరోజు సాయంత్రంగాని, రేపు వుదయంగాని ఓడనుండి సరకు దింపటం ప్రారంభమవుతుంది.

దక్షిణ వియత్నాంలో అంతర్యుద్ధం

అమెరికా ఎటూ జోక్యం పెట్టుకోదట

వాషింగ్టన్, మే 18

బౌద్ధుల కేంద్రమైన దానాంగ్‌లో తన రాజకీయ ప్రత్యర్థులను అణచడానికి ప్రధానికి జరుపుతున్న సైనిక పోరాటంపై అమెరికా అధికారులు ప్రత్యక్ష విమర్శను చేయబూనరని ఉద్దేశించారని తెలియవచ్చింది.

ఈ విషయంలో అమెరికా జోక్యం కలిగించుకుంటే విదేశాలు మరింత తీవ్రతర మవుతాయని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి.

పెంచి పోషిస్తున్న తన వర్గాలలో ఐక్యతను సాధించడమే అమెరికా లక్ష్యంగా కనిపిస్తున్నది.

కీపైమాజీ సైన్యాధిపతి విమర్శ

హ్యూ. మే 17

ప్రస్తుతం దక్షిణవియత్నాంలో జరుగుతున్న రాజకీయ సంక్షోభంవలన లాభించేది వియత్నాంగ్‌కుమూతపడేననిదక్షిణవియత్నాం ప్రధాన సైనిక ప్రాంత మాజీకమాండర్ జనరల్ డీన్‌నే దిక్కడ వ్యాఖ్యానించారు.

తనను పదవి నుండి తప్పించడానికి 'కీ' దానాంగ్-సైన్యాలను ఎందుకు పంపించారో తనకు అర్థం కావటంలేదని ఆయనఅన్నారు.

మార్షల్ 'కీ' తన వాగ్దానాన్ని భంగపరిచాడని ఆయన అన్నారు.

ప్రధాని 'కీ' అబద్ధాలు, మోసం చేస్తున్నారని నే దిక్కడ మాజీ కమాండర్ జనరల్ 'థీ' విమర్శించారు.

కమ్యూనిస్టు వ్యతిరేక వర్గాలకు డీన్‌రస్క్ విజ్ఞప్తి

వాషింగ్టన్, మే 18

తమపక్ష ప్రస్తుత సభ్యులను పరిష్కరించుకోవలసిందిగా దక్షిణ వియత్నాంలోని కమ్యూనిస్టు వ్యతిరేక వర్గాలకు నేడు అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ విజ్ఞప్తి జేశారు.

ఎన్నికలు జరపడానికి పథకాలను దక్షిణ వియత్నాం ప్రభుత్వం త్వరలో ప్రకటిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఫాసిస్టు సైనిక ముఠాకు వ్యతిరేకంగా బౌద్ధుల పోరాటం

దానాంగ్, మే 17

సైగాన్ సైనిక ఫాసిస్టుముఠాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాన్ని కొనసాగిస్తామని నేడు దక్షిణవియత్నాం బౌద్ధులు ఒక ప్రకటనలో తెలియజేశారు. తమపై తోడ్పాటు యివ్వవలసిందిగా ప్రపంచంలోని స్వేచ్ఛాప్రియ ప్రజాస్వామిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఫాసిస్టుసైనికులకు వ్యతిరేకంగా పోరాటం నడపడానికి చివరికి కమ్యూనిస్టులనుజయించి వాస్తవమైన రిపబ్లిక్‌ను నిర్మించడానికిసహకరించ వలసిందిగా ప్రత్యేకించి అమెరికా ప్రజలను వారు ప్రకటనలో కోరారు.

దానాంగ్‌లో ఉద్రిక్తత

సైగాన్, మే 17

దానాంగ్ నగరంలో నేడుకూడ ఉద్రిక్తం

(మిగతా 2 వ పేజీలో)

మే 27 న నెహ్రూ ద్వితీయ వర్ధంతి

జవహర్లాల్ స్మారక కమిటీ నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మే 18

మే 27వ తేదీన రాష్ట్రమంతటా నెహ్రూ ద్వితీయ వర్ధంతిని ఘనంగా జరపాలని, ఆంధ్రప్రదేశ్ నెహ్రూ స్మారక కమిటీ రేపు రోజు రాష్ట్రప్రజలకు విజ్ఞప్తి చేసింది.

స్మారక కమిటీ సమావేశం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన నే దిక్కడ జరిగింది.

సమావేశం అనంతరం ముఖ్యమంత్రి పత్రికలవారితోమాట్లాడుతూ,నెహ్రూ స్మారక నిధికి కనీసంగా ప్రజలు విరాళాలు యివ్వాలని కోరారు.

మన రాష్ట్రంలో 1 కోటి 30 లక్షలు తమ నిధికి వసూలు చేయాలని కోటా తీసుకోవటం జరిగిందని, అయితే రాష్ట్రంలో వర్షాభావం వల్ల పరిస్థితి అననుకూలంగా వున్నందున ఇప్పటికి 32 వేలు మాత్రమే వసూలు అయ్యిందని చెప్పారు.

రాష్ట్రంలో వసూలు అయిన నిధిలో 60 శాతం మేరకు కేంద్ర కమిటీకి యిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

20 నుంచి 27 వ తేదీవరకు రాష్ట్రమంతటా జవహర్ వారంగా జరపాలని స్మారక కమిటీ నిర్ణయించిందని చెప్పారు.

స్మారకనిధి సేకరణకు జిల్లా పరిషత్తు సహకరించవలసిందిగా ప్రభుత్వ కార్యదర్శికి సూచన చేస్తామన్నారు.

రాజేంద్రనగర్‌లో హంగరీ ట్రాక్టర్ల ప్రదర్శన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మే 18

అత్యధిక శక్తిగల హంగరీ ట్రాక్టర్ల ప్రదర్శనకు రాజేంద్రనగర్‌లో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఈ రోజు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు.

సనభారత్ అగ్రికల్చరల్‌కమర్షియల్‌కార్పొరేషన్ ఆధ్వర్యాన ఈ ప్రదర్శన జరిగింది.

పలువురు శాసన సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు ఈ ప్రదర్శనను తిలకించడానికి వచ్చారు.

90 హార్స్‌పవర్ గల, వివిధ రకాల పనులకు వినియోగించే ట్రాక్టర్లను ఈ సందర్భంలో ప్రదర్శించారు.

శ్రీ తిమ్మారెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలోగల భూమిలో 10 వ వంతుసాగు భూమి వున్న బ్రిటన్‌లో 4 లక్షల ట్రాక్టర్లు వుంటే మన రాష్ట్రంలో 30 వేల ట్రాక్టర్లే వున్నాయని చెప్పారు.

ట్రాక్టర్ల దిగుమతికి రైసెన్సులు మంజూరయినా, పరిస్థితి ఏమీ మెరుగుకావటంలేదని, ఎరువులు, విత్తనాలేగాక, అధునాతన వ్యవసాయానికి ట్రాక్టర్లవంటి యంత్రాల సమకూర్చటం రైతులకు అవసరమన్నారు.

నాగార్జునసాగర్, తుంగభద్ర ప్రాజెక్టుల వంటి ప్రాజెక్టుల క్రింద కొత్త సాగులకు ఈ రకం ట్రాక్టర్లు బాగా ఉపయోగపడతాయనీ చెప్పారు.

ముఖ్యమంత్రి ప్రదర్శనను ప్రారంభిస్తూ రైతులు వ్యక్తిగతంగా ఇటువంటి ట్రాక్టర్లను కలిగివుండలేరని ధాపల స్థాయిలో వీటిని ఉంచి, అవసరమైనప్పుడు రైతులకు అద్దెకిచ్చే ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు.

శ్రీ ధర్మారావు మొదట అతిథులకు స్వాగతం చెప్పారు.

నెహ్రూ స్మారకనిధికి కార్పొరేషన్ తరపున రు. 1116 నిధిగా యిచ్చారు.

హంగరియన్ ప్రతినిధి బూడీ కూడ మాట్లాడారు.

సామ్రాజ్యవాదుల్ని ప్రతిఘటించడానికి అభ్యుదయ శక్తులమధ్య ఐక్యత అవసరం

ఎ. ఐ. టి. యు. సి. మహాసభలో కార్యదర్శి నివేదిక ప్రవేశపెడుతూ డాంగే ప్రసంగం

బొంబాయి, మే 18

"సామ్రాజ్య వాదులు సాంప్రదాయకమైన బలప్రయోగ వ్యవస్థ స్థానే సయా బలప్రయోగ వ్యవస్థను సృష్టించుకున్నారు. ఈ వ్యవస్థలో నవ స్వతంత్ర రాజ్యాల రాజకీయ స్వాతంత్ర్యమూ, సార్వభౌమాధికారమూ నామమాత్రం గానిలవబడుతుంది. వాటి ఆర్థిక వ్యవస్థ సామ్రాజ్యవాదుల పట్టిళ్ళకు, ప్రభావాలకు లోనుకావుతుంది. సామ్రాజ్యవాద గుత్తపెట్టుబళ్ళ దోపిడి కొనసాగించబడుతుంది.

సామ్రాజ్యవాదులు కల్పిస్తున్న ఈ ప్రమాదాన్ని ప్రతిఘటించేటందుకు, అభ్యుదయకర ప్రజాతంత్ర శక్తులన్నీ ఏకం కావాలి. గుత్తపెట్టుబడిదారీ వర్గాలు తమ రాజకీయ ఆర్థిక స్వాతంత్ర్యాలపై తలపెడుతున్న రాజకీయ సైనిక ఘాతుకాల్ని అడ్డుకోవాలని" ఎ. ఐ. టి. యు. సి. మహాసభలో కార్యదర్శి నివేదిక ప్రవేశపెడుతూ ప్రవాస కార్యదర్శి డాంగే యిన ఉద్బోధించారు.

(ఈ వార్తను అందిన మేరకు నిన్ననే యిచ్చాం. - సం)

డాంగే తన ప్రసంగంలో యింకా యిలా అన్నారు.

భారత-పాక్, భారత-చైనా సంబంధాల గురించి ఆయన తమ నివేదికలో ప్రస్తావించారు. భారత చైనాలమధ్య జరిగిన కాల్పుల విరమణ ప్రతిష్టంభనలో చిక్కుపడిపోయింది. కొలంబో ప్రతిపాదనలకు కాలదోషం పట్టింది. యదార్థ పరిస్థితుల ఆధారంగా యెవరో ఒకరు చొరవతీసుకుంటే సామరస్య పూర్వకమైన పరిష్కారానికి అస్కారం యేర్పడివుండేది.

భారత-పాక్ దేశాలమధ్య సంఘర్షణ, 'ఆ సంఘర్షణలో చైనావారి అనవసర జోక్యమూ' సంభవించి వుండకపోతే, భారత చైనాల మధ్య చాలా ముందుగానే సంప్రదింపులకు వీలు కలిగి వుండేది. అని ఆయన అన్నారు. కాశ్మీర్‌కు స్వయం పరిపాలన అన్న పాక్ వాదనకు చైనా పత్రాలను,



ఆ సంఘర్షణ మధ్యలో భారత దేశానికి అల్టిమేటం యివ్వడంలో పోరాట విరమణ జరక్కుండా చేయడమే వారి స్పష్టమైన వుద్దేశమని ఆయన విమర్శించారు.

పెల్లుబికిన సామ్రాజ్యవాద వ్యతిరేకత

అమెరికన్, బ్రిటిష్ సామ్రాజ్య వాదులు బాహాటంగా పాకిస్తాన్ కొమ్ము కాయడానికి సిద్ధం కావడంతో మన దేశ ప్రజల్లో సామ్రాజ్యవాదం పట్ల వ్యతిరేకత పెల్లుగికింది. అయితే చైనా వారి చర్య ఫలితంగా ప్రజల దృష్టి ప్రక్కదారి పట్టింది. సామ్రాజ్యవాదులూ దేశంలోని అభివృద్ధి నిరోధనకులు యీ పరిస్థితిని వుపయోగించుకోవడానికి వెంటనే రంగంలోకి దిగారు. చైనాను వ్యతిరేకంగా అమెరికాలో స్వంత చేసుకోవాలని ప్రచారం చేయనారంభించారు.

ఐ. రా. స ప్రతిపాదనల ఆధారంగా భారత - పాకిస్తాన్‌ల మధ్య పోరాడవిరమణ, సోవియట్ చొరవతో తాష్కెంట్ ప్రకటన రావడంలో ఒక సూతన దశ యేర్పడింది. అయితే తాష్కెంట్ ప్రకటనపట్ల చైనావారి వ్యతిరేకత భారత చైనా వివాదం శాంతియుతంగా పరిష్కారం కావాలని కోరే శక్తుల కృషికి అంతరాయం కల్గించింది. అని ఆయన చెప్పారు.

చైనా వారి భారత వ్యతిరేక ధోరణుల పట్ల నిర్లక్ష్యభావం పనికిరాదు. దేశ రక్షణ కృషి విషయంలో మనం అప్రమత్తతతో మెలగాలి. అయినప్పటికీ, దేశ క్షేమం దృష్ట్యా మొత్తంగా మన దేశ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా, మనం చైనాతో శాంతియుతమైన ఒప్పందానికి వచ్చేటందుకు తప్పక కృషి చేయాలి. అని ఆయన చెప్పారు.

తాష్కెంట్ ప్రకటన: దేశ ప్రజల కర్తవ్యం

తాష్కెంట్ ప్రకటన ఫలితంగా భారత - పాక్ సంఘర్షణ పాక్షికంగా పరిష్కారమైంది. అయితే ఈ ప్రకటన ఆధారంగా భారత - పాకిస్తాన్‌ల మధ్య శాశ్వతమైన శాంతి నెలకొల్పటంకుదు కృషి చేయవలసిన బాధ్యత, ఉభయదేశాల్లోని ప్రజాతంత్రశక్తులపైన వుంది. తమ తమ దేశాల ప్రజలపట్ల వారు నిర్వర్తించి తీరవలసిన బాధ్యత యిది అని శ్రీ డాంగే నొక్కివక్కాణించారు.

కాశ్మీర్

కాశ్మీర్ విషయంలో కొత్తగా స్వయం నిర్ణయం అనే ప్రశ్న యేమీలేదు. కాశ్మీర్ సరిహద్దుల విషయంలో యిప్పుడున్న స్థితి అధారంగా భారత్-పాకిస్తాన్‌లు ఈవివాదాన్ని పరిష్కరించుకొని, యీ తగవాకు శాశ్వతంగా స్వస్తిచెప్పాలి అని ఆయన అన్నారు.

సంక్షోభంలోపడ్డ దేశ ఆర్థికవ్యవస్థ

మనదేశ ఆర్థికవ్యవస్థ తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకున్నది పాలకపార్టీ చేస్తున్న తప్పిదాలే యిందుకు కారణం. ప్రభుత్వరంగాన్ని విస్తరించకపోవడమూ, స్వలాభాపేక్షయుతమైన పెద్దపెద్ద భాగంకర్షణమూ, గుత్తపెట్టుబడిదారీవర్గాలూ ప్రయోజనం రంగాన్ని విస్తరింపచేసుకోనటంవలన అనుమతించడం, విదేశ పెట్టుబడులవలన మన ఆర్థిక వ్యవస్థను

(మిగతా 5 వ పేజీలో

మాస్కోకు కోసిగిన్ తిరుగు ప్రయాణం

టోక్యో, మే 18

సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ ఎనిమిదిరోజులపాటు జపాన్ అధికార రిపబ్లిక్‌లో అధికారికత్యాన్ పర్యటన జరిపి నేడు నిమానంలో కైరోనుంచి స్వదేశం బయలుదేరారు.

ఆయనకు అధ్యక్షుడు నాజర్, ఇతర జపాన్ అధికార రిపబ్లిక్ అధికారులూ వీడ్కోలు నిచ్చారు.

అనకాపల్లిలో 35 గ్రామాల ప్రజల ఆకలియాత్ర

రేషన్ పెంచాలని డిమాండ్

[విశాలాంధ్ర విలేకరి]

అనకాపల్లి, మే 17

అనకాపల్లి తాలూకాలోని 35 గ్రామాలకు చెందిన సుమారు 4 వేలమంది స్త్రీలు, పురుషులు నిన్న అనకాపల్లిలో ఒక పెద్ద ఆకలియాత్ర జరిపారు.

మండుటెండను లెక్కచేయకుండా వీరు పలు ప్రధాన వీధుల్లో ఊరేగింపు జరిపారు. తరువాత శాసనసభ్యులు శ్రీ గోవిందరావు, శ్రీ రామన్న, మునగపాక సర్పంచ్, శ్రీ బోగినాయుడు, శ్రీ పొడ్డేడ అప్పలస్వామి, శ్రీ గంగారావు, శ్రీ వేగి కృష్ణా, శ్రీ గుడివాడ సుసింహమూర్తి మొదలగువారు గల ఒక ప్రతినిధివర్గం తాసీల్దారును కలుసుకొని ప్రస్తుతం గ్రామాలలో నెలకు తలా ఒక్కింటికి యిస్తున్న 1½ కిలోగ్రాముల రేషన్‌ను 15 కిలోలకు పెంచాలని డిమాండు చేస్తూ ఒక మెమొరాండమును వారికి సమర్పించారు. పట్టణాలలో చట్ట బద్ధ రేషనింగును ప్రవేశపెట్టాలని, కరువు నివారణ పనులు వెంటనే ప్రారంభించాలని వీరు తమ విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు.

ఈ నెలాఖరులోగా తమ కోర్కెలు నెరవేర్చని పక్షంలో ప్రత్యక్ష చర్యకు ప్రజలు పూనుకోగలరని ఈ ప్రతినిధివర్గం తెలిపింది.

మెమొరాండంలో పేర్కొన్న కోర్కెలు నెరవేర్చేందుకుకై పై అధికారులను ఒప్పించేందుకు తాను తాయిత్తులా కృషి చేయగలనని తాలూకా ఆఫీసులో నిరీక్షిస్తున్న ప్రదర్శకుల సమక్షంలో తాశీల్దారు చెప్పారు.

కరువు ప్రమాద నివారణకు శాశ్వత జాతీయ పథకం

హైద్రాబాద్ పత్రికా గోష్ఠిలో ముఖ్యమంత్రి సూచన

హైదరాబాద్, మే 19

దేశంలో తరచు ఇబ్బందికి గురవుతున్న ప్రాంతాలలో శాశ్వత ప్రాతిపదికపై కరువు నివారణ చర్యలు తీసుకోవటానికి వీలుగా నాల్గవ పంచవర్ష ప్రణాళికాకాలంలో రు. 200 కోట్లు పెట్టుబడితో ఒక జాతీయపథకాన్ని కేంద్రప్రభుత్వం చేబట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నే డిక్కడ పత్రికలవారితో అన్నారు.

దక్షిణాది రాష్ట్రాలలో వీటా కొన్ని ప్రాంతాలు కరువుపీడనగురికావటం అనేక దశాబ్దాలుగా జరుగుతున్నదని. కరువు వచ్చినపుడు ఏవో కొన్ని తాత్కాలిక చర్యలు తీసుకొన్నంత మాత్రాన ప్రయోజనం లేదని జాతి శ్రేయస్సు దృష్ట్యా, కొంచెం సాహసించి, శాశ్వతమైన పథకాన్ని చేబట్టవలసిందిగా అని అన్నారు.

శాశ్వత ఇబ్బంది నివారణ చర్యలు అవసరమని ఇబ్బంది నివారణ సంఘంయూహించినందుకు హర్షం ప్రకటించారు.

వచ్చే నాలుగు,ఐదు సంవత్సరాలలో ఈ పథకం అమలు జరపకపోతే లాభంలేదని ఆయన చెప్పారు.

ఇబ్బంది నివారణ చర్యలగురించి ఇప్పటికే అనేక నివేదికలు ప్రభుత్వం దుంచుకున్నాయి. ఇవి సరిగాలేనటుంటే మరో కమిటీని నియమించి, సమస్యను పరిశీలించవచ్చునని అన్నారు.

ఇండోనేషియాతో శాంతి చర్చలకు మలేషియా సుముఖత

కౌలాలంపూర్, మే 18

శాంతి సంధానంకోసం ఇండోనేషియా విదేశాంగమంత్రి అలీ మూలీక్‌ను కలుసుకోవలసిందిగా నేడు మలేషియన్ మంత్రివర్గం ఉపప్రధాని టున్ అబ్దుల్ రజాక్‌ను కోరడానికి నిశ్చయించింది.

నేడు కౌలాలంపూర్‌లోపున్న మంత్రులలో సీనియర్ అయిన హోం శాఖామంత్రి డా॥ ఇస్మాయిల్ వారం వారం జరిగే మంత్రి వర్గసమావేశంలో ఇదిచెప్పారు.ప్రధానిటుంకూ అబ్దుల్ రహమాన్ ఉత్తర సుంబాలోనూ, టున్ రజాక్ సింగపూర్‌లోనూ విశ్రాంతి కోసం వున్నారు.

పరస్పరులను పెట్టిఅడుగుటంటి సమావేశానికి అవసరాలు కలిగివచ్చలవలన లేదనీ, మలేషియా రాష్ట్రాలలో ప్రధాని ప్రాయంగా పట్టుబడ్డారు. పట్టుబడ్డారు అనియన చెప్పనట్లు ఆస్ట్రేలియన్ ప్రెస్ క్లబ్ వారు కమిషన్ పేర్కొంది.

విశాలాంధ్ర

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ విధానాలు

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకులందరూ విడుదలైన తర్వాత, మొట్ట మొదటిసారిగా ఆ పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం ఇటీవలనే కలకత్తాలో జరిగింది. దేశాన్నెదుర్కొంటున్న తక్షణ రాజకీయ సమస్యలపై ఆ పార్టీ ఎట్టి వైఖరి అవలంబిస్తుందా అని ఎదురుచూసిన వారికి పొలిట్ బ్యూరో చర్చలు, విడుదలైన తీర్మానం ఆశాభంగం కలిగించి తీరుతాయి.

మరొక తొమ్మిది నెలల్లో దేశవ్యాపితంగా జనరల్ ఎన్నికలు జరుగనున్నాయి. కాంగ్రెస్‌ప్రభుత్వ దుష్పరిపాలనతో విసిగిపోయిన ప్రజానీకం ప్రత్యామ్నాయ మార్గంకొరకై, ప్రజాతంత్ర ప్రతిపక్షాల వైపు ఎదురు చూస్తున్నది. గత కొద్దినెలల్లో వివిధ రాష్ట్రాలలోనూ, ముఖ్యంగా కేరళ, బెంగాల్‌వంటి రాష్ట్రాలలో ప్రజాతంత్ర ప్రతిపక్షాలమధ్య ఏర్పడిన ఐక్య కార్యాచరణ ప్రజానీకాన్ని ఎంతో ఉత్సాహపరచింది. ప్రజాతంత్ర ప్రతిపక్షాలన్నీ ఐక్యమైనట్లయితే, వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు గుత్తాధికారాన్ని దేశవ్యాపితంగా బలహీన పరచటమేగాక, కేరళ, బెంగాల్‌వంటి రాష్ట్రాలలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు ఏర్పరచగల అవకాశాలుకూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజాతంత్ర ప్రతిపక్షాల ఐక్య సంఘటనలో కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీల ఐక్యతకు కీలక స్థానమున్న విషయమూ ప్రజలు గుర్తిస్తున్నారు.

ఈ కీలకసమస్యపై మార్క్సిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో ఒకతీర్మానం చేస్తూ కాంగ్రెసు దుష్పరిపాలనను అంతంచేసేందుకై ప్రజాతంత్ర పార్టీలన్నీ కలిసిరావాలని విజ్ఞప్తిచేసింది. కాగా అదేతీర్మానంలో "ప్రజలంతా గుర్తించిన అభివృద్ధి నిరోధక పార్టీలకంటే రివిజనిజమే (భారత కమ్యూనిస్టుపార్టీకి వారు పెట్టిన పేరు) ప్రజోద్యమాన్ని పక్కదారిన పట్టించే ప్రమాదకర శక్తి" అని పేర్కొన్నది.

కాంగ్రెసును ఓడించేందుకు ప్రజాతంత్ర ప్రతిపక్షాల ఐక్యసంఘటనను నిర్మించాలనే పట్టుదల, కంటె,కమ్యూనిస్టుపార్టీని బలహీనపరచి, తమపార్టీని బలపరుచుకోవాలనే సంకుచిత దృష్టి, ఆ పార్టీ నాయకులలో నేటికీ ప్రబలంగా వున్నట్లు ఈతీర్మానం ద్వారాస్పష్టమౌతున్నది. ఇది శోచనీయం.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి సంబంధించిన సిద్ధాంత సమస్యలపై వారెట్టిచర్చ చేయలేదు. బహుశా ఎన్నికలయ్యేవరకు ఆ విషయం ప్రస్తావించకపోవచ్చు. దేశ రాజకీయపరిస్థితులను గురించిన రాజకీయ నివేదికను తయారుచేసేందుకు ఒక ఉపసంఘాన్ని నియమించారు. జూన్ నెలలో జరిగే వారి కేంద్రకమిటీ సమావేశంలో ఆ నివేదికను ధృవీకరించటానికి ప్రయత్నం జరగవచ్చు. ప్రస్తుతం బొంబాయిలో జరుగుతున్న అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు పట్ల ఎట్టివైఖరి నవలంబించాలి అనేసమస్యపై కూడకలకత్తాలో దీర్ఘచర్చలు జరిగాయి. ఎఐటియుసి ఐక్యతను భగ్నంచేయాలని ఒకవర్గం వాదించినా, అధిక సంఖ్యాకులు వారి వాదనను తిరస్కరించటం గమనార్హం.

ప్రాతినిధ్యార్హతల విషయంలో వచ్చిన వివాదపరిష్కారానికి ఒక ఉపసంఘాన్ని ఏర్పరచటం ద్వారా, ఎఐటియుసి జనరల్ కౌన్సిల్ ఈ వివాదాన్ని సవ్యంగా పరిష్కరించింది. ఈ విషయమై శ్రీ డాంగే చేసిన సూచనను, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు రామమూర్తి బలపరిచారు.

కార్మికోద్యమ ఐక్యతను కాపాడిముందుకు తీసుకునిపోవాలనే బలీయమైన ప్రజావాంఛ, వేర్వాటు ధోరణులను ప్రదర్శించే వారినైతం, ఎలా ఐక్యతకు ఆంగీకరించేటట్లుచేయగలదో ఎఐటియుసి ఉదంతం రుజువుచేస్తున్నది.

కాగా జనరల్ ఎన్నికలలో అవలంబించవలసిన ఎత్తుగడల విషయంలో మార్క్సిస్టుపార్టీవైఖరి అనిశ్చితంగానూ, ఆశాభంగం కలిగించేదిగానూ ఉన్నది.

కేరళ, బెంగాల్ రాష్ట్రాలలో వామపక్ష ఐక్య సంఘటనలు ఇప్పటికే ఏర్పడి పనిచేస్తున్నాయి. వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు ఐక్యమైతే కేరళలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉన్నది. ఈ విషయాన్ని స్పష్టంచేస్తూ ఇట్టి వామపక్ష ఐక్య సంఘటన నిర్మాణానికి ముందుకురావలసిందిగా కేరళ మార్క్సిస్టుపార్టీకి, కేరళ కమ్యూనిస్టు సమితి ఇటీవలనే ఒక విజ్ఞప్తి చేసింది. ఐక్యసంఘటనలో భాగస్వాములైన పార్టీలు, సంఘటనలో లేని ఇతర పార్టీలతో ఒప్పందాలు, సర్దుబాట్లు చేసుకోటానికి స్వేచ్ఛ ఉంటుందని కూడా కమ్యూనిస్టు పార్టీ స్పష్టంచేసింది. 1965 మార్చిలో జరిగిన మధ్యంతర ఎన్నికలలో వామపక్షాల మధ్య వివాదగ్రస్త అంశంగా తయారై ఒప్పందం కుదరకుండా అడ్డుపడిన ఒక కారణాన్ని, ప్రదేశ్‌కమ్యూనిస్టు సమితి ఇప్పుడుతొలగించింది.

ఇట్టి విజ్ఞప్తిని కేరళ కమ్యూనిస్టు సమితి చేసినప్పటికి, కేరళలో మార్క్సిస్టు నాయకులు ఇతర పక్షాలతో సర్దుబాట్ల విషయమై ఎట్టివశ్రద్ధ చూపుతున్నారే కాని వామపక్ష ఐక్య సంఘటన పట్ల పూర్తిఉత్సాహం కనపరచటం లేదు.

ఆంధ్రలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఇంకొక్క అడుగు ముందున్నారు. కాంగ్రెస్‌ను ఓడించుటే తమ సంకల్పమని తీర్మానమైతే వారి రాష్ట్రకమిటీ చేసింది. కానివారిముఖ్యనాయకులు హెచ్చుమంది చేసే ప్రసంగాలలో, కాంగ్రెసు అభ్యర్థులు గెలిచినా ఫరవాలేదు,గాని కమ్యూనిస్టు అభ్యర్థులు గెలవకూడదనే ధోరణి ప్రదర్శిత మౌతున్నది. ఏ పరిస్థితులలోనూ కమ్యూనిస్టుపార్టీలో ఎన్నికలలోసైతం ఐక్యత కూడదనే వైఖరి ప్రదర్శిస్తున్నారు.

తమ కార్యకర్తలలోఅనైక్యతా ధోరణిని, కమ్యూనిస్టు వ్యతిరేక ఉద్రేకతను రెచ్చగొడుతున్నారు. 'రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాటం' అనేపేరుతో ఈవిచ్ఛిన్న కర కృషి సాగిస్తున్నారు. కార్యకర్తలలో, సభ్యులలో ఇట్టి ఉద్రిక్త వాతావరణాన్ని కొనసాగించటం ద్వారా, పైకమిటీలు చేసే ఐక్యతా కృషికి భంగంకలిగించటానికి, ఒక వేళ పైకమిటీలు ఐక్యతా పిలుపు ఇచ్చినా, ఆచరణలో దానిని వమ్ము చేయటానికి ఈ వర్గం యత్నిస్తున్నది.

మార్క్సిస్టుపార్టీ నాయకత్వం ఇట్టి వ్యతిరేక వైఖరిని అనుసరిస్తున్నప్పటికీ ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గం కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తుల ఐక్యసంఘటనకై విజ్ఞప్తినిచేసింది. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీనాయకులు ప్రదర్శిస్తున్న ఐక్యవ్యతిరేక ధోరణిని, గుర్తిస్తూనే, కాంగ్రెసుకు వ్యతిరేకంగా మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీతో, ఎన్నికల ఒప్పందం కుదుర్చుకోవడానికితనగాఢ అభాంక్షను వ్యక్తం చేసింది.

పశ్చిమ బెంగాల్ మార్క్సిస్టు పార్టీలోనూ. ఐక్యతా వ్యతిరేక ధోరణి బలీయంగా ఉంది. వివిధ రాష్ట్రాలలోని ఈ ఐక్యతా వ్యతిరేక ధోరణుల ప్రభావంవల్లనే. మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో, ద్వంద్వాత్మకమైన తీర్మానాన్ని చేసిందని స్పష్టం.

మార్క్సిస్టు పార్టీ నాయకులు పైకి ఎంత నిరాకరించినా, వారి పార్టీలో రెండు విరుద్ధ ధోరణులు వ్యక్తమౌతున్నాయి. కమ్యూనిస్టు పార్టీని కూడా, ఒక అతివాద పార్టీగా గుర్తించి, వారితో ఎన్నికల ఒప్పందాలను చేసుకోవాలనే ధోరణి ఒకటి. అందుకు విరుద్ధంగా కమ్యూనిస్టు పార్టీని ఓడించటమే ఎన్నికలలో తమ ప్రధాన కర్తవ్యమని భావించే ధోరణి మరొకటి. ఈ రెండు ధోరణులమధ్య సంఘర్షణ ఎలా పరిష్కార మౌతుందనే అంశంపైననే, ఎన్నికలలో మార్క్సిస్టు పార్టీ అవలంబించే ఎత్తుగడలు ఆధారపడిఉంటాయి.

మార్క్సిస్టు పార్టీలోని ఐక్యతా వ్యతిరేక ధోరణి వర్గంవారు ప్రమాదకరమైన పొరపాటు అంచనాలను వేస్తున్నారు.

వివిధ రాష్ట్రాలలో తమబలాన్ని అతిగా అంచనా వేసుకోవటం ఇందులో మొదటి పొరపాటు.

కాంగ్రెసును ఓడించాలంటే మితవాద మతవాద శక్తులతో ఐక్యత తప్ప మార్గాంతరంలేదనేది వీరి రెండవ పొరపాటు అంచనా. ప్రజాతంత్ర, వామపక్ష శక్తుల బలాన్ని వీరు తక్కువ అంచనా వేయటంవల్ల. వామపక్షాలలో ప్రముఖ స్థానం వహిస్తున్నకమ్యూనిస్టుపార్టీ పట్ల గుడ్డి వ్యతిరేకత ప్రదర్శిస్తున్నందున, ఈపొరపాటు ధోరణి ఏర్పడుతున్నది.

ఈ విధానాలద్వారా వీరు ఆచరణలో కాంగ్రెసు గుత్తాధికారం కొనసాగేందుకు, ప్రజా ఉద్యమ ఐక్యత విచ్ఛిన్న మయ్యేందుకు తోడ్పడుతున్నారు. ప్రజాతంత్ర ప్రతిపక్షాలపై ప్రజానీకంపెట్టుకొన్న విశ్వాసాన్ని వమ్ముచేస్తున్నారు. ఆచరణలో అభివృద్ధి నిరోధక శక్తులకు బలం చేకూరుస్తున్నారు.

వివిధ ప్రజాతంత్రప్రతిపక్షాలకు సిద్ధాంత రాజకీయ విభేదాలున్న మాటనిజం. కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీలమధ్య ముఖ్య సమస్యలపై సిద్ధాంత, రాజకీయ విభేదాలున్నమాటనిజం. కాగా ఈ విభేదాలన్నిటికంటె కూడా ప్రధానమైన అంశం మరొకటి ఉంది. నయావలసవాదుల రాజకీయ ఆర్థిక ఒత్తిడి, అవత్తిడికి లొంగిపోతున్న ప్రభుత్వ విధానాలు, అవిధానాలనుప్రతిఘటించి ఓడించవలసిన ఆవశ్యకత, అతి ముఖ్యవిషయం.

ప్రజాతంత్ర ఉద్యమ పురోగతికి కీలకమైన ఈ అంశంకంటె కమ్యూనిస్టుపార్టీ పట్ల తమకు గల వ్యతిరేకతే ప్రధానమైనదని, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ భావించినట్లయితే, వారు చేజేతులా ప్రజాతంత్రశక్తుల ఐక్యతను, కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసిన వారవుతారు.

ఈ వాస్తవాన్ని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు గుర్తిస్తారని, రానున్న ఎన్నికలలో కాంగ్రెసు వ్యతిరేక ప్రజాతంత్ర ఐక్య సంఘటన నిర్మాణానికి దోహదకరమైన విధంగా, ఎన్నికల ఎత్తుగడలను, ప్రచారాన్ని రూపొందించుకుంటారని ఆశించుదాము. ఐక్యతా వ్యతిరేక ధోరణి వారి పార్టీలో తాత్కాలికంగా బలీయంగా ఉన్నా, కాలక్రమేణ ప్రజాతంత్రశక్తుల ఒత్తిడి ఫలితంగా ఐక్యతా ధోరణి బలపడగలదని కూడా ఆశించుదాము.

కేరళలో సుస్థిర ప్రభుత్వానికై వామపక్షాల ఐక్యత

రాష్ట్ర కమ్యూనిస్టుసమితి పిలుపు

తమ మధ్య వున్న ఐక్యతను బలపరుచుకుంటూ, వచ్చే సాధారణ ఎన్నికలలో విజయం సాధించడానికి, వామపక్ష, ప్రజాతంత్రశక్తులన్నీ బలమైన ఐక్యసంఘటనగా రూపొందాలని అన్ని అతివాదపార్టీలకు ప్రజాతంత్ర భావాలుగల వ్యక్తులకు కేరళ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ పిలుపునిచ్చింది. గత ఏప్రిల్ చివరివారంలో త్రిచూర్‌లో రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సమావేశం జరిగింది.

సాధారణ ఎన్నికలలో కాంగ్రెసును ఓడించడానికి, సుస్థిరమైన ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని యేర్పాటుచేయడానికి అలాంటి వామపక్ష ఐక్యత అవసరమని రాష్ట్ర కమ్యూనిస్టుసమితి తెలియజేసింది.

కేరళ రాష్ట్ర కమ్యూనిస్టుసమితి యీ విధంగా తెలియచేసింది.

స్పష్టమైన కార్యక్రమ ప్రాతిపదికపై వామపక్ష పార్టీలలోనూ, అభివృద్ధికరభావాలు గలవారితోనూ వామపక్ష ఐక్యసంఘటన యేర్పడాలి. తాము ఎన్నికలలో తగినంత సంఖ్యలోయెన్నికైతే,అభివృద్ధికరప్రజాతంత ప్రభుత్వాన్ని యేర్పాటు చేయాలన్న నిర్వచనమైన ప్రకటనతో రాష్ట్ర అసెంబ్లీ స్థానాలకు అత్యధిక సంఖ్యలో యీ ఐక్య సంఘటన అభ్యర్థులను పోటీ పెట్టాలి.

సాధారణ ఎన్నికలలో వామపక్షపార్టీలు యీ దృక్పథాన్నీ అనుసరిస్తే విజయం తథ్యం. ఇదే ప్రజల విజ్ఞప్తి. ప్రజల కోరిక.

నిరంతరం పెరుగుతున్న ఆర్థికయిబ్బందులను, వివక్షతకు వ్యతిరేకంగా కేరళ ప్రజలు పోరాడుతూనే, ప్రస్తుత పరిస్థితికి మూలకారణం కాంగ్రెస్‌పార్టీ దుష్పరిపాలనయేనని గతంలోకంటే యిప్పుడు యెక్కువగా తెలుసుకొంటున్నారు. ప్రజలంతా ఐక్యంగా వుంటే ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని యేర్పాటు చేయగల ఆశాభావంతో వున్నారని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి తీర్మానించింది.

గత అనుభవాలు

ఈ ఆశాభావాలకు, అంచనాలకు వెనుక వున్న ముఖ్యమైన కారణం గత తొమ్మిది మాసాలు అంతకంటె యెక్కువగా వామపక్ష పార్టీలు ఐక్యంగా పనిచేసిన అనుభవమే.

1965 లోనే భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, ఆర్,యస్.పి. కొంతమంది అభివృద్ధికర భావాలు గలయిండిపెండెంట్లు వుమ్మడి కార్యక్రమాన్ని రూపొందించడానికి ఐక్య సంఘటన ప్రాతిపదికపై ఎన్నికలలో పోరాడడానికి దగ్గర కొచ్చారు.

ఐక్య సంఘటనలో లేని కాంగ్రెసేతర పార్టీల యెడల అనుసరించవలసిన వైఖరిపై ఐక్య సంఘటన యెలా బ్రష్టత్వానికి దారితీసిన విషయం, కేరళలోని ప్రతి సామాన్యునికి విదితమే.

మొత్తంగా ఎన్నికలపరిణామాలు ప్రజాతంత్ర అభివృద్ధి శక్తులకి వ్యతిరేకంగా వెళ్లడైంది ప్రతి వారికి తెలుసు. పరితంగా సంకీర్ణాలు ప్రభుత్వంలో తాము బాధపడిన యింకా పడుతున్న యిబ్బందులు కేరళ ప్రజలకు తెలుసు.

ఇంతకుముందు, దుర్భరంగాను, అనైక్యతతోనూ, వున్న వాతావరణం, తమ శ్రేయస్సును రక్షించేందుకు యిటీవలిసారులో వామపక్ష ఐక్యసంఘటన నిర్వహించిన పాత్రవల్ల కేరళ ప్రజలతో కలిగినఅవిశ్వాసం పూర్తిగా తుడిచివేయబడింది.

ఉమ్మడి పనికై వివిధ విధానాలుగల వామపక్ష పార్టీలు దగ్గరకొస్తే కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యే విషయం సహజం. అయితే గత తొమ్మిది మాసాలుగా గడిచిన అనుభవం వల్ల ప్రజలలో పార్టీలలో ఐక్యతా భావం కలుగుతున్నట్లు మనకు తెలుస్తుంది. ఇది సంతోషించదగిన విషయం.

వామపక్ష పార్టీలతో ప్రస్తుతం వున్న ఐక్యత యింకా బలపడి, తమక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి యీ వామపక్ష ఐక్య సంఘటన కేరళ ప్రజల చేతులలో బలమైన అధికార ఆయుధంగా రూపొందాల్సిన అవసరం ఈ రోజు ఎంతైనా వుందని కేరళ కమ్యూనిస్టు సమితి అభిప్రాయపడుతున్నది.

స్పష్టమైన కార్యక్రమం ప్రాతిపదికగా, వామపక్ష పార్టీల అభివృద్ధికర భావాలు గల యిండిపెండెంట్లు, ఐక్య సంఘటనగా యేర్పడి, తాము ఎన్నికలలో తగినన్ని స్థానాలలో గెలుపొందితే వామపక్ష ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని యేర్పాటు చేస్తామని ప్రకటించి. అత్యధిక శాసన సభాస్థానాలకు పోటీ పెట్టాలని రాష్ట్ర సమితి తన అభిప్రాయం వెల్లడించింది. ప్రస్తుత పరిస్థితిలో అలాంటి ఐక్య సంఘటన నిలబడగలిగే అవకాశం వుండడమే ప్రాముఖ్యమైన విషయం.

విజయావకాశం

కేరళ కాంగ్రెసుతోగాని, ముస్లిమ్‌లీగ్‌తోగాని, పొత్తు పెట్టుకోవాలనే అవసరంగాని అవశ్యకతగాని వున్నదని మాపార్టీ అంగీకరించడంలేదు. అయితే యీ విషయంలో తాము యింకొక ఎన్నికల విధానాన్నిఏర్పాటు చేయాలని, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ యస్. యస్. పి. అనుకొంటున్నట్లు తమ పరిచయద్వారా కనపడుతున్నది.

వారి విధానాలు ఒకేమాదిరిగా వున్నట్లు కనపడుతున్నది. ఈ రెండుపార్టీలూ వామపక్ష పార్టీల ఐక్యసంఘటనకు అంత ప్రాముఖ్యాన్ని యివ్వడంలేదు. పైగా కాంగ్రెసుకు వ్యతిరేకంగా, ప్రజాతంత్ర ప్రతిపక్షం అన్న పేరుతో, కాంగ్రెసు అభివృద్ధి నిరోధక పార్టీలతోసహా పొత్తులు, అవగాహనకు ప్రయత్నించుకున్నది.

వామపక్ష ప్రభుత్వాన్ని బలపరచని, వామపక్ష ఐక్యసంఘటన కార్యక్రమాన్ని అంగీకరించని, కాంగ్రెసును బలపరచగానీ లేక కాంగ్రెసులో పొత్తుపెట్టుకొనిగానీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యేర్పాటు చేయడానికి పోయే యివ్వనివారితోగానీ పొత్తు, అవగాహన, ప్రమాదకరమైన మార్గం, ఇదే మా అభిప్రాయం.

కాంగ్రెసేతర పార్టీలతో పొత్తుయేర్పరచుకోవాన్ని సమస్యను యింకా కొన్ని వామపక్ష పార్టీలు తెస్తున్నాయి. ఈ విధానాన్ని లేవనెత్తి వామపక్ష పార్టీల కార్యక్రమాన్ని స్తిమితంచేయాలని కోరడం మంచిదిగాదని మేము అభిప్రాయపడుతున్నాం.

కేరళలో ప్రస్తుత పరిస్థితిలో వామపక్ష ఐక్య సంఘటన ప్రజాతంత్ర అభివృద్ధి భావాలు గల ఇండిపెండెంట్లు మెజారిటీ స్థానాలను సంపాదించగలరు.

ఐక్య సంఘటనలో లేని కాంగ్రెసేతర పార్టీతో, వామపక్ష పార్టీలు యే పార్టీతైన పరస్పరసహకారం చేయవలసుంటే మేము అభ్యంతరం చెప్పం. అయితే వామపక్ష శక్తి, వామపక్ష ఐక్యసంఘటన బద్దలు కాకూడదు.

అలాంటి సమస్యలపై ఆ పార్టీలు తమ వ్యక్తిగతమైన వైఖరులను అవలంబించడానికి పూర్తి స్వాతంత్ర్యముంటుంది.

వామపక్ష ఐక్య సంఘటనను విస్తృత పరచాలన్న ప్రాముఖ్యతను గురించి యెక్కువగా చెప్పనవసరంలేదు. సాధ్యమైనంత సంఖ్యలో ఇండిపెండెంట్లను మనం కూడ కట్టుకోవాలి. వామపక్ష ఐక్యసంఘటన తన వేదికపుండి సహాయం చేయవలసిన ఇండిపెండెంట్లను దగ్గరకు తెచ్చుకోవాలి.

కాంగ్రెసుపార్టీని ఓడించడానికి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని యేర్పాటు చేయడానికి వామపక్ష పార్టీల, శక్తుల ఐక్యత అవసరమని మనం గమనించాలి.

ఈ అభిప్రాయంతోనే యిచ్చిపుచ్చుకునే వైఖరితో. వామపక్ష సంఘటనను విస్తృత పరచాలి.

మన ప్రజల క్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి ఇదొక్కటే మార్గం.

న్యూఢిల్లీ, మే 17

పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్‌లోని గ్రామాలపై భారత సైనికదాడులు ఏప్రిల్ 29 న కాల్పులు జరిపారని పాక్ పత్రికలలో వచ్చిన వార్తలు పూర్తిగా కట్టుకథలని, వాటికి ఎటువంటి ఆధారాలు లేవని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ ఖండించారు.

వ్యాఖ్యలు-విమర్శలు

కేంద్ర యిరిగేషన్ మంత్రి బాధ్యతారహిత వైఖరి

నదీ జలాల పంపకం గురించి సంధానలు జరపడానికై ఆంధ్ర రాజధానికి వచ్చి మూడు రోజులపాటు ఉన్న కేంద్రయిరిగేషన్ మంత్రి శ్రీఫక్రుద్దీన్ అహమ్మద్‌అలీ, పోచంపాడు ప్రాజెక్టును సందర్శించటానికి అన్ని సన్నాహాలను చేసుకొని అకస్మిక క్షణంలో ఆ పర్యటనను రద్దు చేసుకొనడం చాలా శోచనీయ విషయం.

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం ఎంత త్వరగా పూర్తి అవుతుందా, అని తెలంగాణా ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ ప్రాజెక్టు మొదటదశ పూర్తిఅయితే సుమారు మూడు లక్షల ఎకరాల భూమికి నీరు అందుతుంది. తెలంగాణా ప్రాంతంలో సమృద్ధిగా ఆహార ధాన్యాల పంటకు అవకాశం ఏర్పడుతుంది.

ఈ ప్రాజెక్టు మొదటిదశకు రు 20 కోట్లు కావలసి ఉంది. ఈ ప్రాజెక్టును చతుర్థ ప్రణాళికలో జాతీయ ప్రాజెక్టుగా దీనికొరకు సత్వరం పూర్తి చేయాలని తెలంగాణా ప్రాంతీయ సంఘంవారు మంత్రికి ఒక మెమొరాండం కూడా సమర్పించారు.

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుల పట్ల వాటి సత్వర నిర్మాణానికి అవసరమైన నిధుల కేటాయింపుపట్ల చిన్నచూపు చూస్తున్నదనే తీవ్ర అసంతృప్తి ఆంధ్ర ప్రజలలో ఇప్పటికీ ఉంది. అందుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టుపట్ల ఏటేటి కాయేడు ఎదురవుతున్న ఆర్థిక వనరుల కొరతే ప్రత్యక్ష నిదర్శనం. 1954లో ప్రారంభించిన తుంగభద్ర డాము రు నాటికి పూర్తికాక పోవడం 1956లో ప్రారంభించిన తుంగభద్ర ఎగువకాల్వ మొదటి దశకూడా ఈనాటికి పూర్తి కాకపోవడం పరో నిదర్శనం. అదేవిధంగా ఖమ్మంపోచంపాడు ప్రాజెక్టుకు కేంద్రం ఏర్పరతరబడి తగిన నిధులు రేటాయించక అశ్రద్ధ చేస్తూంది. రాష్ట్ర ప్రభుత్వం ఈయేటికి కోటిరూపాయలు మించి ఈ ప్రాజెక్టుకు రేటాయించలేకపోయింది. ఇటువంటి పరిస్థితుల్లోపోచంపాడు ప్రథమదశ పూర్తి అవడానికి ఎన్నేళ్లు పడుతుందో ఎవరు చెప్పలేరు.

శ్రీ ఫక్రుద్దీన్‌అలీ ఆంధ్రప్రదేశ్‌పర్యటన సందర్భంలో శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులనిర్మాణాన్ని అవి ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఖుదుగు పరిశీలించడం కనీస ధర్మం. అది ఆంధ్ర ప్రజలకు ఎంతోసంతృప్తికలిగించే విషయం. అట్టి పరిస్థితుల్లో కనీసం పోచంపాడునైనా సందర్శించాలని అన్ని సన్నాహాలను పూర్తిచేసుకొని ఆ పర్యటనను ఆఖరిక్షణంలో అకారణంగా రద్దుచేసుకోవడం రాష్ట్ర అధికార, అనధికార వర్గాల వారందరికీ తీవ్ర ఆసంతృప్తి, నిరుత్సాహ కల్గించినందుకే అందులో ఆశ్చర్యపడవలసిన అవసరం ఏమీలేదు.

శ్రీ ఫక్రుద్దీన్ పోచంపాడు వెళ్ళనున్నారని పత్రికావిలేకరుల బృందం అప్పుడే అప్రాంతానికి వెళ్ళడం. రాష్ట్ర యిరిగేషన్ మంత్రి, యితరులు అర్ధరాత్రిదాటక ప్రయాణంకొరకై వేచిఉండడం ఆఖరిక్షణంలో ఒక టెలిఫోన్ కబురుపై ఈ పర్యటనను శ్రీ ఫక్రుద్దీన్ రద్దు చేసుకోవడంతో కేంద్రమంత్రి ప్రదర్శించవలసిన బాధ్యతాయుత వైఖరిగా ఇది ఎంతమాత్రం కనబడటంలేదు. ఇంతకీ శ్రీ ఫక్రుద్దీన్‌పు నిర్వహిస్తున్న పనిపట్ల ఏమిటీ అంటే రాత్రి జరిగిన మహాయిరాట హోజరు కావడం మాత్రమే.

ఒక రాష్ట్ర ప్రజలు అత్యంత ప్రధానంగా ఎంచుకున్న ప్రాజెక్టుపట్ల కేంద్రమంత్రి ప్రదర్శించవలసిన శ్రద్ధాసక్తులకు యిది ఎన్నటికీ తార్కాణంకాజాలదు. ఆంధ్ర దేశంలోని ప్రధాన యిరిగేషన్ ప్రాజెక్టులను సందర్శించకుండా కేంద్ర యిరిగేషన్ మంత్రి వెళ్ళిపోవడం "సింగరు అడ్డంకి వెళ్లనూ వెళ్ళాను రాదూ వచ్చాడన్న సామెతను గుర్తుకు తెచ్చే విధంగా ఉంది.

* * *

జూన్ నెలాఖరుకు అందుబాటులో లక్షల ఎకరాలకు నాగార్జున సాగర్ నీరు అందించగలమని యివిచకకు రాష్ట్ర, కేంద్రమంత్రులు చెబుతూ వచ్చారు. కాని అదిప్పుడు సాధ్యపడక పోవచ్చునని కేంద్రమంత్రి డా॥ కె. యల్. రావు ఇటీవల ప్రాజెక్టును సందర్శించి వచ్చిన అనంతరం హైదరాబాద్‌లో తెలిపారు.

మామర్ల సిమెంటుఫ్యాక్టరీ కార్మికసమ్మెవలన సిమెంటు సరఫరా లేక ప్రాజెక్టుకట్టడం ఏకి 11 రోజులు ఆగిపోయిందనీ జూన్ నెలాఖరున నీరు అందించడంలో వైఫల్యానికి యిదొక కారణమని కేంద్ర మంత్రి శ్రీ రావు అంటున్నారు.

కాని, వాస్తవ పరిస్థితి ఏమంటే నాగార్జునసాగర్ డాము స్పిల్‌వే 490 అడుగులు వైనాగా, సైస్పిల్‌వే 550 అడుగులవరకు జూన్‌లోపల నిర్మించడం సాధ్యం కాదని ఏప్రిల్ నెలాఖరున నాగార్జునసాగర్‌కు వచ్చినపుడు శ్రీ కె. యల్. రావుగారే చెప్పారు. అందుచేత, ఈ సంవత్సరం భూముల సాగుకు నీరుఅందించే సమస్యలేదని అన్నవారే నిర్ణయించుకోవడం జరిగిందట. కాని ఎన్నికల ప్రచారానికో మరెందుకో మన రాష్ట్ర మంత్రులు"ఇదిగో జూన్, జూలైనాటికి నీరు అందించుతున్నాం" అని ప్రచారం చేసారు.

జూన్‌నాటికి మహాఅయితే 480 అడుగుల వరకు మాత్రమే స్పిల్‌వే నిర్మించడం సాధ్యమనీఅట్టివరిస్థితుల్లో వరదవచ్చినప్పుడే కాలువలోకి నీరు పారుతుంది తప్పితే ఆర్డోబరు నాటికి కాలువల నీటిపారుదల ఆగిపోతుందనీ అందుచేత మూడు మూసాలపాటు లభించే నీటిని సమ్ముకొని ప్రాజెక్టుక్రింద ఈ యేటికి భూములు సాగుచేయడం అసాధ్యమనీ తెలుస్తున్నది.

రాగా సిమెంటులేక ప్రాజెక్టు నిర్మాణం ఆగింది 5 రోజులు మాత్రమే. ఆ తరువాత ఇతర ప్రాంతాల సిమెంటు రానే వచ్చింది.

అసలు సిమెంటు స్టాక్‌కోసం ఎంతో ఖర్చుచేసి గోదాములు నిర్మించారు. దాని ఈ గోదాములు ఎప్పుడూ ఖాళీగానే ఉండువచ్చాయి. కారణం. మామర్ల సిమెంటు ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే సిమెంటు అంతా నాగార్జునసాగర్ డాముకే వస్తూందన్నవారంటే లేదు. ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తిలో కొంతభాగం వేరే అమ్ముకుంటున్నట్లు అనేక పిర్యాదులున్నాయి. అందుచేత నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం పంటుపడి పోవడానికి కార్మిక సమ్మె కారణమని ప్రచారం చేయడం వాస్తవ పరిస్థితి దుర్గుణ వర్ణనం తప్ప చేయరాదు.

వాస్తవ పరిస్థితి ఏమంటే సిమెంటుకొరత కారణంగా అయిదారోజులు డాము నిర్మాణం ఆగకుండా సాగించినప్పటికీ,కాలువలో ఆరు నెలంపాటు నీరు పారడానికి తగినంత ఎత్తుకు స్పిల్‌వే, సైస్పిల్‌వే నిర్మించడం సాధ్యమై ఉండేదికాదు. అందుచేత యీఏడు నాగార్జునసాగర్ నీటిని భూములకు అందించుతామని. పంట్రులు యిచ్చే హామీ నమ్మదానికి వీలులేనిది ఆ విషయంలో రైతాంగం తగు జాగ్రత్త వహించి యుండవలసి వుంటుంది.

భూగర్భంలో అణ్వాస్త్ర పరీక్షల నివారణ మహాసభ మే 23 నుంచి

స్టాక్‌హోంలో

స్టాక్‌హోం, మే. 18

భూగర్భంలో అణు పరీక్షలను నివారించేందుకు గల సాధ్యమార్గాలపై స్టాక్‌హోంలో యీ నెల 23 నుంచి 27 వరకు మహా సభ జరుగనున్నదని నేడిక్కడ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

ఈ సమావేశంలో భారత దేశం, జపాను, కెనడా, ఆస్ట్రియా, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లు పాల్గొనున్నాయనికూడ తెలిపింది.

ఈ పద్ధతిలో జరుగుతున్న ప్రపంచ మహాసభను అణుకరహిత దేశాలను అహ్వానించాలని స్వీడన్ అధికారులు క

కూలి హెచ్చింపు పోరాటాలకు వ్యవసాయకార్మికులు సిద్ధపడాలి

తిరుపూరు తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభ నిర్ణయం

తిరుపూరు, మే 15

ప్రతి వ్యవసాయ కార్మికునికి 1-12-0, ప్రతి వ్యవసాయ కార్మిక స్త్రీకి 1-6-0 లకు తక్కువ లేకుండా కనీస కూలి యిచ్చేటట్లు రైతాంగం వద్దకు రాయబారాలు వెళ్ళాలనీ, అవసరమైతే పోరాటాలకు కూడా సిద్ధపడాలనీ తిరుపూరులో జరిగిన తాలూకా వ్యవసాయ కార్మిక ప్రథమ మహాసభ తీర్మానించింది.

సభకు సుమారు 100 మంది ప్రతినిధులు 14 గ్రామాలనుండి హాజరయ్యారు.

శ్రీ రామిశెట్టి కృష్ణయ్య సభకు అధ్యక్షత వహించారు.

సభా ప్రారంభంలో శ్రీ టి. వి. విఠల్ రావు, కార్యనంచశర్మ, పడులేకర్, అబ్దుల్ హమీద్, తదితర కార్యకర్తల మృతికి సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనంగా నిలబడ్డారు.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు శ్రీ బొడ్డు, దేవసుందరం సభను ప్రారంభించారు.

గతంలో జిల్లాలో కార్మికులకొరకు కనీస వేతనాల చట్టంకొరకు ఆందోళన చేసిన ఫలితంగా చట్టం 1961 సంలో వచ్చిందిగాని యిప్పటికీ రేట్లలో చాలా తేడాగా యున్నదని చట్టంలోని లోపములను విపరీతాన్యాయపు చట్టం కొరకు ఆందోళన చేయవలసిన అవసరం గూర్చి వివరించారు.

జిల్లా లో 75 వేల యకరములు బంజరుభూమి వున్నదని. యిప్పటికి చేసిన ఆందోళన చాలదేని, పటిష్టమైన వుద్యమాన్ని నిర్మించి పట్టాల కొరకు కృషి చేయవలసిన అవసరముందని, అన్నారు. కనీస, నిత్యజీవితావసర వస్తువుల ధరలు, కార్మికుల కర్తవ్యం, జిల్లాలో వివిధ తాలూకాల పరిస్థితులుమీద సహజ హాల్లాడారు. మే నెల చివరలో జరిగే జిల్లా కార్మిక మహాసభ ప్రాధాన్యతను గూర్చి వివరించారు.

తిరుపూరు తాలూకాకమ్యూనిస్టుపార్టీకార్యదర్శి శ్రీ సుంకర వీరభద్రరావు, తాలూకా పరిస్థితులు, యిదివరకే సాధించినవిజయాలు, ముందు కర్తవ్యాలనుగూర్చి ఉపన్యసించారు.

రాష్ట్రకమ్యూనిస్టుపార్టీనాయకులు శ్రీగజ్జల మల్లారెడ్డి, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావుగార్లు కార్మికుల కర్తవ్యాలను వివరించి, వ్యవసాయ కార్మికుల పోరాటాలకు కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటు ఎల్లవేళలవుంటుందని హామీ ఇచ్చారు.

కూలీరేట్లమీద, పాలేళ్ళ జీతాలమీద జరిగిన చర్చలో అన్ని గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆయా గ్రామం పరిస్థితులు, ప్రాంతాల పరిస్థితుల ప్రాతిపదికపైన కనీసం స్త్రీకి 1-6-0 పురుషునకు 1-12-0 తగ్గకుండా కూలి పెంపుదలకు రాయబారాలు, ఆందోళనలు, అవసరమైతే పోరాటాలకు సిద్ధపడ్డం తప్పక కనీసం 20 గ్రామాల్లో కృషి చేయాలని తీర్మానించడమైనది. ఆహారసమస్య, బంజరు భూములకు పట్టాలు సత్వర పరిష్కారానికి ఆందోళన, సంఘ నిర్మాణంమీగూర్చి చర్చించి తీర్మానాలు చేశారు.

నూతన కమిటీకి అధ్యక్షులుగా శ్రీ రామిశెట్టి కృష్ణయ్య కార్యదర్శిగా, శ్రీ కేమిశెట్టి కోటయ్య 17 మందితో కమిటీని ఎన్నుకొన్నారు. మరి 6 గురిని కోఆప్ చేసుకొనుటకు కమిటీకి అధికారంయిస్తూ తీర్మానించారు. జిల్లాసమాహాసభకు 20 మంది ప్రతినిధులను ఎన్నుకొనుట జరిగింది. కేమిశెట్టి కోటయ్యగారి ముగింపు ఉపన్యాసంతో సభా కార్యక్రమం ముగిసింది.

శ్రీ పొన్నగంటి అప్పారావు (సర్పంచ్, కూనవరం) అధ్యక్షతన రాత్రి బహిరంగ సభ జరిగింది.

సభకుముందు చేపట్టిన ఊరేగింపు ప్రారంభిస్తూ నేడు వ్యవసాయ కార్మిక సంఘ అవసరాన్ని గురించి చురుకైన రాజకీయ పరిజ్ఞానం లేకుండా కష్టజీవులంతా సంఘ సభ్యులుగా చేరవలసిన అవసరం. అలాగే కార్మిక సంఘం నుండి చీలిపోయిన ముఠాలను తిరిగి సంఘంలో చేరవలసిందిగా ఎజిత్తు చేశారు.

అధ్యాత. శ్రీగజ్జలమల్లారెడ్డి ఉపన్యసించారు. శ్రీ దాసరి నాగభూషణరావు జిల్లాలోని వ్యవసాయ కార్మికుల కోర్కెలు నాలుగు నాళ్ళయినవిని ఎక్కువ గ్రామాల్లో పోరాటాలు నిర్వహించి అనుకూలత ఏర్పరచి అందుకు తగినవారు అన్ని విధాల సమాయత్తులనే పోరు యిచ్చారు.

అధ్యక్షుల వారి సమాప్తితో సభ ముగిసింది. (వి. వి.)

ఏలూరులో ఆంధ్రమహిళా సభ

ఏలూరు, మే 15

ఆంధ్ర రాష్ట్ర ఆంధ్రమహిళా సంఘం, ఆంధ్రరాష్ట్రపరిషత్ తాలూకా సంఘం, పశ్చిమ గోదావరిజిల్లా గ్రామీణ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యాన ఈ నెల 16 వ తేదీన ఏలూరులో ఏలూరులో జరుపుటకు నిర్ణయించబడింది. మహాసభకు కేంద్ర మంత్రులు శ్రీ జగజీవన్ రామ్, శ్రీ కె. సంజీవయ్య, శ్రీ వి. ఎస్. మూర్తి, రాష్ట్రమంత్రులు శ్రీ టి. వి. రావు పంతులు, శ్రీమతి సరోజినీదేవి, మాజీమంత్రి శ్రీ పార్థసారథి అధ్యక్షులుగా ఆహ్వానించబడుట నిర్ణయించబడింది.

శ్రీరాములు గంగయ్య అధ్యక్షతన, శ్రీ కె. సుబ్బారావు, శ్రీ యస్. వి. వి. వెంకయ్య ఉపాధ్యక్షులు, శ్రీ యం. రాజేశ్వరరావు, శ్రీ పి. పంచనం కార్యదర్శులుగా ఆహ్వాన సంఘం సమ్మేళనంలో ఏర్పడింది. మహాసభ సర్వాధ్యక్షులుగా జరుగుచున్నారు.

నల్లబెల్లి సర్పంచిపై విచారణ జరపాలి

ఎరుకలవానికి యిచ్చిన సోషల్ వెల్ ఫేర్ నిధి తాజేసినందుకు

నల్లబెల్లి, మే 15

వరంగల్ జిల్లా వర్ధన్నపేట బ్లాకు నల్లబెల్లి గ్రామస్థుడు ఎరుకల భాగయ్యపు యెల్లయ్యకు గత సంవత్సరం జిల్లా సోషల్ వెల్ ఫేర్ నిధి నుండి కేటాయించబడిన నిధి వర్ధన్నపేటపంచాయతీ సమితినుండి రు500 లు మంజూరు అయినది. పంచాయతీ సమితి ఆఫీసు(వర్ధన్నపేట)లోడబ్బుముట్టిన్నట్లునంతకము చేయించుకొని నల్లబెల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ దుగ్యాల రామారావుకి యిచ్చినారు. అ డబ్బు తర్వాతయిస్తానని చెప్పి రెండు సంవత్సరములు అయినాఇంతవరకు యివ్వలేదు. ఇప్పుడు యివ్వనిరాకరిస్తూ వున్నాడు.

వర్ధన్నపేట సమితిలో వెనుకబడ్డతరగతులకు కేటాయించిన నిధులు గ్రామసర్ పంచులకు దఖలు పడుతున్నవి. యిదే విధంగా పర్వతగిరి సర్పంచ్, హరిజనుల యిండ్లకు మంజూరు అయిన డబ్బు కాజేసినారు. హాస్టలు ప్రారంభించి, అన్నంపెట్టుచున్నట్లు తర్వాత గిరిసర్పంచి శ్రీ యర్రబెల్లి జగన్నాథరావు రు 4563-0 కాజేసిన విషయం విశాలాంధ్రపాఠకులకు విదితమే. పైఅధికారులకు దరఖాస్తులు పంపినప్పటికీ యింతవరకు ఆయనపై ఎట్టి చర్యా తీసుకోలేదు.

వర్ధన్నపేట సమితినుండి వెనకబడ్డ తెగల పేరుతో జరుగుతున్న మోసాలపై బహిరంగ విచారణ జరపాలని, నల్లబెల్లి గ్రామ వ్యవసాయ కార్మికసంఘం సమావేశమైఅభ్యర్థిస్తున్నది. ఈసమావేశానికి40 మందివ్యవసాయ కార్మికులుహాజరుఅయినారు.బ్లాక్ కమ్యూనిస్టు సమితికార్యదర్శి శ్రీ ఎ. టూర్యా వేతనచట్టం నిర్ణయించినమేరకు జీతాలు తీసుకోవాలనీ, సంఘటిత శక్తితో వ్యవసాయ కార్మికులు తమ కోర్కెలను సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ గోపాలకృష్ణ గోఖలే శతజయంత్యుత్సవం

బ్రాహ్మణకోడూరు, మే 16

శ్రీగోపాలకృష్ణ గోఖలే శతజయంత్యుత్సవం బ్రాహ్మణకోడూరు గోల్లేడిజిల్లా పరిషత్ పున్నత పాఠశాల ఆవరణలో ఉన్నతోపాధ్యాయులు శ్రీ ఎం. రామకృష్ణరావు అధ్యక్షతన జరుపబడినది. శ్రీ మారవపెద్ది వెంకటసుబ్బారావు చిత్రించిన గోఖలే చిత్రపటమును పురవీధులలో ఊరేగించిన తర్వాత ఉన్నత పాఠశాలలో శ్రీ వి. ఎస్. పట్నాయక్ ఆవిష్కరించారు.

ఈ సందర్భమున శ్రీ కంచర్ల వెంకటరత్నంగారికి యూత్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వారిచే సన్మానం జరుపబడింది వారి వ్యక్తిగత సత్యాగ్రహం, వార్తాజీవితం, కాంగ్రెసు పదవులు వారు గడించిన జీవితమును గూర్చి పలువురు ఉపన్యసించారు.

శ్రీ గొట్టే చిత్తరవయితంయిన మూకపెద్ది వెంకటసుబ్బారావుగారి చిత్రకళోపాసనను బట్టి సాంస్కృతిక కళాసమితివారు సన్మానించారు. గోఖలే వారిని గురించి మరికొందరు వక్తలు మాట్లాడారు.

ఖాద్యతైలాల ధరలపై కంట్రోలు

లోక్‌సభలో ఆహారమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 17

ఖాద్యతైలాల ధరలపై కంట్రోలు పెట్టే అవకాశం వున్నదని నేడు లోక్‌సభలో ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సూచన ప్రాయంగా అన్నారు.

ఖాద్యతైలాల ధరలు ఇటీవల పెరిగిన దృష్ట్యా వీటిపై కంట్రోలు పెట్టాలని ఆలోచించవలసివుంది. అయితే నూనె విత్తనాలకు కొరతగావున్న దృష్ట్యాను యిప్పుడు కంట్రోలు విధించడము అని ఆయన అన్నారు.

గత సంవత్సరకాలంలో ఖాద్యతైలాల ధరలు జరిగాయని వచ్చిన విమర్శల కారణంగా ఆహారమంత్రి యీ ప్రకటన యిచ్చారు.

కేంద్ర మంత్రివర్గ సభ్యుల ఆస్తుల వివరాలు అందచేత

న్యూఢిల్లీ, మే 17

కేంద్ర మంత్రివర్గ సభ్యులందరూ తమ తమ ఆస్తిపాస్తుల వివరాలను అందజేశారని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు రాజ్యసభలో వ్రాతపూర్వకంగా తెలియచేశారు.

ఖమ్మం తపాల ఉద్యోగులచే 'కోర్కెల దినం'

ఖమ్మం, మే 16

ఖమ్మం తంతి తపాల ఉద్యోగుల సమన్వయ కమిటి శ్రీ యస్. నాగేశ్వరరావుగారి అధ్యక్షతన సమావేశమై 'కోర్కెల దినం' జరిపారు. సమన్వయ కమిటి కన్వీనరు శ్రీ సి. హెచ్. కృష్ణమూర్తి, శివరామకృష్ణ, ఇంజనీరింగ్ సహృదయులు యస్ నాగేశ్వరరావు, యం. హాంపరంగారావు గారలు సమస్యల కోర్కెలపై ప్రసంగించారు. దిగువ తీర్మానములు ఆమోదించారు.

డివిజన్ ప్రమోషన్ పొందిన కనిష్ఠ ప్రమోషన్లు వెంటనే కనుపురత్వం పూర్తి కాలం చెల్లించాలి.

కనుపురత్వమును జీతంతో కలపాలి.

కనుపురత్వం యిచ్చే పద్ధతిని మార్చాలి. ఈ తీర్మానములను ప్రధానమంత్రి ఆర్థిక మంత్రి తపితపులకు పంపబడినవి. (వి. వి.)

ఖమ్మంజిల్లాలో నీటిపారుదల స్కీముల మంజూరు

ఖమ్మం, మే 13

ఖమ్మంజిల్లాలో దిగువ ఉపహరించిన యిరిగేషన్ స్కీములను వరంగల్ సర్కిల్, పి.డబ్ల్యుడి, సూపరింటెండింగ్ యింజనీయర్ గత నెలలో మంజూరుచేసినారు.

ఇల్లెందు తాలూకా: లవ్వగూడెం గడ్డి చెరువు పునరుద్ధరణ రు 1, 35,300/.

బూర్గంపాడుతాలూకా: రేగుళగూడెంవాగు ప్రక్కన కొత్త చెరువు నిర్మాణం. రు. 1,39,590/-

మధిరతాలూకా: పొడవరం పూలవాగు పైన అనకట్ట నిర్మాణం రు. 230000/.

ఇల్లెందు తాలూకా: సింగరూపాకం ప్రాజెక్టు ఎడమ కాలవ విస్తరణ రు. 37,500/-

నెల్లూరు జిల్లాలో డబ్బా కిరసనాయిల్ రు. 30

సక్రమ పంపిణీకి జిల్లాఅధికారులు వెంటనే పూనుకోవలసిన ఆవశ్యకత

అల్లూరు, మే 17

నెల్లూరు జిల్లాలో కిరసనాయిలును కృత్రిమ కరువు ఏర్పడిందనీ, వర్తకులు బ్లాక్ మార్కెటులో డబ్బా కిరసనాయిలు రు. 30 లకు అమ్ముకొన్నారనీ, ఫలితంగా అనేక వ్యవసాయ పనులుకూడా ఆగిపోతున్నాయనీ, అందుచేత జిల్లా అధికారులు వెంటనే యీ సమస్య పరిష్కారానికి పూనుకొని ప్రజలకు అసలురేటుకు కిరసనాయిలు సప్లయి అయేటట్లు శ్రద్ధ వహించాలనీ కోరుతూ దక్షిణ నెల్లూరు జిల్లా రైతుసంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఏలూరు దశరథ రామయ్య ఒక విజ్ఞప్తి చేశారు.

ఇంకా క్రింది విధంగా తెలియ జేశారు.

నెల్లూరులో కిరసనాయిల్ కంపెనీలు మాయిలాన్, బర్మాషెల్, శేషాచలం, కాల్టెక్స్ వగైరా అయిదు కంపెనీలు వున్నవి. ఈ కంపెనీలవారు గత నాలు నెలలుగా కిరసనాయిలు,హ్రూడాయిలు కొరతను అవకాశంగా తీసుకొని విపరీతంగా బ్లాకుమార్కెటులో అమ్ముచున్నారు. అంటే డబ్బా కిరసనాయిలు రు 9 లు అయితే రు 25 ల వరకు అమ్ముచున్నారు. ఇంజన్లక్రింద సాగుబడి చేయు రైతాంగం క్రూడాయిల్ చిక్కక కోటం పైన్లు, పరిపైన్లు చాలా నష్టపడినారు. క్రూడాయిల్ చిక్కనందున బ్లాకు మార్కెటులో బారెలు అమ్మకంరేటుకన్న రు 100 ల వరకు పెన్సు అమ్ముచున్నారు. చిల్లరగా గ్రామాలలో రు. 30/- ల వరకూ అమ్మినారు. అందువల్ల కిరసన్ కంపెనీలవారు కొన్ని లక్షల రూపాయలు సంపాదించినారు. ఇంత గందరగోళం జరుగుతున్న అధికారులుమాత్రం పూనుకొనలేదు. జిల్లా రైతుసంఘ ప్రతినిధులు కలెక్టరును కలుసుకొని వెంటనే బ్లాకు మార్కెటును అరికట్టాలని, కిరసనాయిలును క్రూడాయిల్‌ను అధికారుల స్వాధీనం చేసుకొని పంపకం చేయాలని కోరినారు. ప్రజల తీవ్ర ఆందోళన తర్వాత ఎట్టకేలకు జిల్లా అధికారులు లైసెన్సు లేనిదే అమ్ముకూడదని లైసెన్సుల కొరకు జిల్లా సప్లయి ఆఫీసుకు అర్జీలు పెట్టుకొమ్మన్నారు.

లైసెన్సుఫీజు రు. 5 లు గవర్నరు పేర రిసైటు డీమ్చువర్తకు రు 100 లు హోల్‌సేలు వర్తకులు వర్తకు. 500 లు చొప్పున డిపాజిట్ క్రింద సేలంగ్సు బాండ్లద్వారా సమానం లక్ష రూపాయలు నిర్బంధముగా వసూలు చేసినట్లు తెలియచున్నది.

కాని అధికారులు పై కంపెనీల వారివద్ద నుండి స్టాకు స్వాధీనం చేసుకోనందున అయిలు కంపెనీలవారు స్టాకులేదంటూ, బ్లాకు మార్కెటులో అమ్ముకొనడం ప్రారంభించినారు. దీనితో ప్రజలలోను, దిన, వారపత్రికలలోను తీవ్ర ఆందోళన ప్రారంభమైనది. దీనితో మొదట లైసెన్సు వుండా లన్న నిర్బంధాన్ని మార్చుచుని, వెంటనే టెంపరరీ పర్మిట్లు యిచ్చుటకు అధికారులు పూనుకున్నారు. తాత్కాలిక పర్మిట్లలోగూడా వివరీతంగా లంచగొండి విధానం, బ్లాకు మార్కెటు పెరిగిపోయింది. వున్న స్టాకును తీసుకొని యిండ్ల ప్రాతిపదికపై పంచనందున వ్యక్తిగత పర్మిట్లు తీసుకొన్నవారు కూడా కొంత మంది ఎక్కువ ధరకు విక్రయించి లాభాలు కూడా సంపాదించినారు. అందువల్ల సక్రమంగా అన్ని గ్రామాలకు కిరసనాయిలు అందలేదు. ఈ రోజు కూడా గ్రామాలలో డబ్బా రు. 30 లు అమ్ముకున్నది. దీనికి కారణం వచ్చిన స్టాకు లెక్కలు తీసుకొని సక్రమంగా ఒక అధికారిద్వారా పంపకం చేయిందకపోవడమే. జిల్లా సప్లయి ఆఫీసు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసులు, తహసీలుదార్లు ఎవరికివారు ఎత్తివేయ యిచ్చుట ప్రారంభించినారు. అందువల్ల వచ్చిన స్టాకు పర్మిట్లు అధికముగా యిచ్చుట జరిగినది. అందువల్ల అనేక గ్రామాల నుండి వచ్చిన పర్మిటుపై కిరసనాయిలు దొరకక కోటాలు తరలబడి నెల్లూరులో వున్న కంపెనీలచుట్టూ తిరుగుచున్నారు. దీని వల్ల అనేకమంది ఖర్చులు అగుచున్నవి. అనేక కష్టనష్టములకు గురి అగుచున్నారు. కొంతమంది అధికారుల వ్యక్తిగతంగా పలుకుబడి వున్న వ్యక్తులు, ఒకచే నుండి పదు డబ్బాలు యివ్వడం జరుగుతున్నది. దీనివల్ల వచ్చిన స్టాకు కొద్దిమంది వ్యక్తులు అంచుకుంటున్నది. అనేకమంది పేదలుమరియు వారు బ్లాకుమార్కెటులో కొనుట రు. 1-50 లకు కొనవలసి వస్తున్నది.

కిరసనాయిలు పంపకంలో ఈ క్రింది వర్తకులు అయిన జరుపవలసినదిగా కోరుచున్నారు:

1. నెలకు జిల్లాకు కావలసిన పరిమితుల పట్టున కిరసనాయిలు తెప్పించుటకు అధికారులు తగువర్య తీసుకోవాలి.

2. జిల్లాకు వచ్చిన కిరసనాయిలు స్టాకును వెంటనే తాలూకాలకు పంపించాలి.

3. వచ్చిన స్టాకుమాత్రం పూర్తిగా యివ్వాలి.

4. తాలూకాలో తహసీలుదార్లు గ్రామాలకు సరఫరా కోటాను యిండ్ల సంఖ్యనుబట్టి పంచాలి.

5. గ్రామాలలో రేషను కార్డులు అమలు పరచాలి.

6. రిసైటు డీలర్లకు రవాణా ఖర్చులు యివ్వాలి.

7. నెలూరుకు వచ్చియున్న హ్రూడాయిల్ స్టాకు యింజన్లు క్రింద సౌకర్యానికి అగుచూ వుండాలి.

తీగురాజుపల్లి సర్పంచ్‌గా కమ్యూనిస్టు ఎన్నిక

దొంకనగరం, మే 16

వరంగల్ తాలూకా వర్ధన్నపేట బ్లాక్ తీగురాజుపల్లి గ్రామ సర్పంచ్‌గా శ్రీ యింగిలి నారాయణరావు ఎన్నికైనారు. ఇది వరకు వున్న సర్పంచ్ కాంగ్రెస్ సభ్యుడు. ఆయన గ్రామ సర్పంచ్ పదవికి రాజీనామా యిచ్చిన పరిస్థితిలో యీ ఎన్నిక జరిగింది. కమ్యూనిస్టు సభ్యుడు ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ సమావేశం

కాకినాడ, మే 16

ఈ నెల 26 వ తేదీన కాకినాడలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ సమావేశం జరుగుతుంది. కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేస్తారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ముల ప్రాతిపదికపై యింజనుగల రైతులకు పర్మిట్లు యివ్వాలి

8. బ్లాకు మార్కెటులో అమ్ముచున్న కిరసనాయిలు, హ్రూడాయిలు వెంటనే స్వాధీనం చేసుకోవాలి.

9. నెలూరులో దత్కెర కార్డులపై పంపకం చేయుటవల్లగాని, కిరసనాయిలుకు రేషను కార్డులు వల్లగాని యిచ్చుటగాని, లేక నియ్యాం కార్డులపైనాని కిర్సనాయిల్ కొన్నివేల కుటుంబాలకు పంపకం చేయులాగున చూడాలి.

భీమవరం మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షులుగా శ్రీ జి. వెంకటస్వామి ఎన్నికయ్యారు.

ప బెంగాల్ లేఖ

ఆహారోద్యమంపై ఉద్దేశపూర్వకంగా కాల్పులు

అనధికార విచారణ సంఘం దర్యాప్తులో వెల్లడి

కలకత్తా, మే 15

ఇటీవల పశ్చిమ బెంగాల్లో పెద్దమెత్తున జరిగిన ఆహారోద్యమంపై పోలీసులు ఉద్దేశపూర్వకంగా కాల్పులు జరిపి అనేక మంది మరణానికి కారకులైనట్లు, ప్రభుత్వ ఆహార విధానం పూర్తిగా విఫలమైనట్లు యీ నెల 9 వ తేదీ నుంచి ప్రారంభమైన అనధికార విచారణ సంఘ దర్యాప్తులో వెల్లడైంది.

అఖిలభారత బార్ అసోసియేషన్ పశ్చిమ బెంగాలు శాఖ నియమించిన అనధికార దర్యాప్తు కమిషన్ మే 9 న బహిరంగ విచారణతో తన పనిని ప్రారంభించింది. ఈ దర్యాప్తు కమిషన్‌లో అస్సాం, రాజస్థాన్ హైకోర్టుల మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ సర్జూప్రసాద్, అలహాబాదు హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ఎ. యన్. ముల్లా, కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ఎన్. సి. చటర్జీలు సభ్యులుగా ఉన్నారు. ఇటీవల పశ్చిమ బెంగాలు ఆహార ఉద్యమం సందర్భంగా జరిగిన పోలీసుకాల్పులతో సహా పోలీసు దౌర్జన్యాలను దర్యాప్తు జరపడానికి మే 9న బహిరంగ విచారణతో తన పనిని ప్రారంభించింది. బహిరంగ విచారణకు ముందు కమిషన్‌కు అనేక సంఘటనలపై 250 వ్రాత పత్రాలు అందాయి.

కలకత్తాలో విచారణ జరిగిన 3 రోజులలో ప్రముఖ రాజకీయ కార్యకర్తలు, న్యాయవాదులు, రాజకీయ, కళాకారులు, గృహిణులు యింకా అనేకమంది కమిషన్ యెదుట సాక్ష్యమిచ్చారు. సాక్ష్యమిచ్చిన ప్రముఖులలో బంగ్లా కాంగ్రెస్ నాయకురాలు శ్రీ అజిత్ముఖర్జీ, రాజకీయ సలహాదారు సన్యాల్, అసన్‌సోల్ కార్మిక నాయకుడు శ్రీ నిరంజన్ ఉన్నారు. ప్రముఖ న్యాయవాది శ్రీ అజిత్. కె. దత్త బహిరంగ ప్రకటన చేశారు. పోలీసు దౌర్జన్యాలు ప్రముఖంగా జరిగిన బరీహాట్, అసన్‌సోల్, కృష్ణనగర్ మొదలైన ప్రాంతాలలో స్థానిక దర్యాప్తు జరపడానికి, సాక్ష్యాలను వినడానికి కమిషన్ పర్యటించింది.

పై సాక్ష్యాలవలన ప్రభుత్వ ఆహార విధానం విఫలత, దుర్భర జీవన పరిస్థితులు, పోలీసులుఉద్దేశపూర్వకంగా జరిపినదౌర్జన్యం బహిరంగంగా వెల్లడయ్యాయి.

అనధికార కమిషన్ తన కార్యక్రమాన్ని జూన్ నెలాఖరు పూర్తిజేసి నివేదికను ప్రచురించ వచ్చునని కమిషన్ అశిస్తున్నది. అనధికార దర్యాప్తు కమిషన్ యింతవరకు సక్రమంగా తనకార్యక్రమాన్ని ప్రారంభించలేదు.

బిల్లాలకు వ్యతిరేకంగా రేయాన్ కార్మికుల పోరాటం

హుగ్లీజిల్లాలో త్రివేణి వద్దనున్న 2500 మంది కెరోరాయ్ రెయాన్ కార్మికులు ఏప్రిల్ 23 నుండి సమ్మె చేస్తున్నారు. కక్షలో తొలగింపబడిన కార్మికులను తిరిగి పెట్టుకోవాలని, నెలకు రు. 135 కనీసవేతనం, సరిపోయిన స్థాయిలో కనుపురత్వం, గ్రాట్యుటీ పథకప్రవేశాలను డిమాండు చేస్తూ కార్మికులు సమ్మె జేస్తున్నారు. సమ్మెను భగ్నం చేయడానికి పోలీసులు విస్తృతంగా రంగంలోకి దిగినప్పటికీ, ఐ. యన్. టి. యు. సి. నాయకులు సమ్మెను పచ్చిస్థం చేయడానికి తీవ్రప్రయత్నాలు జరిపినప్పటికీ సమ్మె కొనసాగుతూనేవుంది.

ఈ పెద్ద కంపెనీ బిల్లాలకు చెందినది. 1931లో ఉత్పత్తి పూర్తిగా ప్రారంభించింది. అప్పటి నుంచి యజమానులకు అధికలాభాలు వస్తున్నాయి.

1964 లో లాభాలు రు 2.32 కోట్లకు పెరిగాయి. ఈ పరిశ్రమలోని కార్మికులు మొత్తం రు 80 లు మాత్రమే పొందుతున్నారు. బిల్లాల చుంపు ప్రభుత్వం మౌకరిల్లే వైఖరి కారణంగా బిల్లాలు కార్మిక వర్గాలను తిరస్కరిస్తున్నారు. కార్మికులు చేసిన నేరమల్లా యూనియన్‌ను ఏర్పాటు చేసుకొనడం, తమ కోర్కెలను వెలిబుచ్చడం. ఈ నేరానికి 30 మంది నాయకత్వ పాత్ర వహిస్తున్న కార్మికులను పనినుండి తొలగించారు. కార్మికులు సమ్మె ద్వారానును నిర్వహించారు. 97 శాతం కార్మికులు సమ్మెకు అనుకూలంగా ఓటు చేశారు. 15 రోజుల ముందుగా సమ్మె నోటీసు ఇవ్వబడింది.

అయితే ప్రభుత్వకార్మికశాఖ తనమామూలు పద్ధతిలోనే మౌనంవహించింది. సమ్మె వాస్తవంగా ప్రారంభమయిన అనంతరం సమ్మె పట్ల వ్యతిరేకమని కార్మికశాఖ ప్రకటించింది. కార్మికులు పెట్టిన 11 డిమాండ్లలోని 4డిమాండ్లను కోర్టుకు సంబంధమైనవి అని ఉత్తర్వు తీసుకొచ్చింది. ఆ ప్రదేశానికి పోలీసు దండుతో 12 మంది ఇన్‌స్పెక్టర్లతో, డిప్యూటి సూపరింటెండెంటు, ముఖ్య అధికారులు యెల్లప్పుడూ 2, 3 పోలీసు వ్యానులతో ఉన్నారు. ఆహార ఉద్యమాన్ని అణచడానికి రప్పించిన పంజాబు సాయుధ పోలీసు, మలబారు స్పెషల్ పోలీసులతాను యీ సమ్మెను అణచడానికి పిలువబడ్డారు. ఐ. యన్. టి. యు. సి. నాయకులు కంపెనీ సరఫరాచేసిన మైక్‌లతో సమ్మెను భగ్నం చేయడానికి ప్రచారంచేస్తున్నారు. పోలీసు రక్షణలో కార్మికనాయకుల యింట్లకుపోయి కార్మికులను భెదిరిస్తున్నారు.

అయితే కార్మికులు ధైర్యంగా నిలబడ్డారు. 400 మంది వాలంటీర్లు సమ్మెను నిర్వహిస్తున్నారు. మిల్లు ప్రాంతాన్ని జాగ్రత్తగా చూస్తున్నారు. కార్మికులకు తోడ్పాటును అందిస్తూ ప్రక్క గ్రామాలలో బహిరంగసభలు జరుగుతున్నాయి. ఇతర ప్రాంతాలలోనున్న కార్మిక సంఘాల కార్యకర్తలు వీరితో సంఘీభావాన్ని ప్రదర్శిస్తున్నారు.

మహిళా సంఘ నాయకురాండ్రు మహిళా కార్మికులకు, సమ్మెదారుల కుటుంబాలకు తమ సంఘీభావాన్ని తెలుపుతున్నారు. యూనియన్ నాయకులు శ్రీయుతులు అరుణ సేన్, గులాం మొహిద్దీన్, ఇతర నాయకులు, తోళ్ళ కార్మికుల ఫెడరేషన్ కార్మికుల పోరాటానికి నాయకత్వం వహిస్తున్నారు.

సమ్మెకు ప్రాథమిక ఉపాధ్యాయుల సన్నాహం

ప్రాథమిక ఉపాధ్యాయులు ఐక్యంగా జరుపుతున్న ఆందోళన ఉద్యమ ఉధృతిని చూచి, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం వారికి వేతనాలు పునర్నిర్ణయించింది. ప్రస్తుతం వున్న నాలుగు రకాల వేతనాలలో ప్రభుత్వం మూడు రకాల వేతనాలను ప్రకటించింది. అవి యీ విధంగా వున్నాయి. 100 రూపాయలనుండి 105, రూపాయలు: 105 రూపాయలనుండి, 125 రూపాయలు, 125 రూపాయలనుండి,180 రూపాయలు,180వందల రూపాయలనుండి 1500 రూపాయలవరకు యిచ్చే గ్రాట్యుటీలో గరిష్ఠ మొత్తాన్ని మాత్రమే పెంచారు. కనుపురత్వం నెలకు 15 రూపాయలు యివ్వాలన్న డిమాండ్‌నుగూడా రద్దు చేశారు.

ప్రభుత్వం విడుదలచేసిన ప్రకటనను ఉపాధ్యాయులు ప్రాణత్వంతోకూడిన తమషాగా పుస్తుదన్నారు.

కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నాయకత్వానవున్న పశ్చిమబెంగాల్ ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘేమ సంస్థ ఆందోళనోద్యమం ప్రారంభించవలసి వచ్చింది.

పశ్చిమ బెంగాల్ ప్రాథమిక ఉపాధ్యాయుల సంస్థ బైఠాయింపు సమ్మె ప్రదర్శన జరపడంతో. ఈ సంస్థగూడా బైఠాయింపు ప్రదర్శన, లాంఛనంగా నిరాహారదీక్ష జరిపారు.

తమ న్యాయమైన కోర్కెలను సాధించుకోవడానికి పశ్చిమ బెంగాల్ ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం, సంక్షేమ సంస్థ సమ్మెను నిర్వహించాలని ఆలోచిస్తున్నాయి.

ఇతర ప్రాథమిక ఉపాధ్యాయుల సంస్థలతో, సంయుక్త కార్యావరణ జరపాలని యీ సంక్షేమ సంస్థ సంప్రదింపులు జరుపుతున్నది.

అఖిల బెంగాల్ ఉపాధ్యాయుల సంస్థ, సెకండరీ ఉపాధ్యాయుల సంస్థ వార్షిక సమావేశంలో, సెప్టెంబరు 15 నుండి తమ డిమాండ్ నెరవేరేంతవరకు పని నిరాకరణ ఉద్యమాన్ని కొనసాగించాలని నిశ్చయించాయి. ఈ వార్షిక సమావేశం బర్దాన్‌లో జరిగింది.

అఖిలభారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య యింతవరకు చేసిన తీర్మానాల అనుసారం నిర్వాహ విధానాన్ని పునర్వ్యవస్థీకరించాలనీ, చతుర్థ ప్రణాళికలో, 14 సంవత్సరాల వయస్సులోపల్లగల బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్యా విధానాన్ని ప్రవేశ

(మిగతా 4 వ పేజీలో)

ఇప్పుడు మీ సిగరెట్టు ఖరీదు ఎక్కువయిందా?



ఎంబెసీ వాడిచూడండి

ఎంబెసీ 28 పైసలకు 10.
బాగాపరిపక్వంచేసిన, రుచియైన ప

రేడియో

శుక్రవారం — మే 20
శక 1888 ★ వైశాఖ 27

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా: 6-45 సూక్తి ముక్తావళి; 6-50 వాద్య సంగీతం; 7-00 తె. వా: 7-15 గాంధీ మార్గము; 7-40 వి. లక్ష్మీనరసమ్మ: వీణ; 8-00 అం. వా: 8-15 హిం. వా; 8-30 హై. ఎ. పలె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మిక మండలి-1-00 వనితావాణి: స్త్రీల కార్యక్రమం; 1-30 అం. వా. 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం హై. రిలే: 6-00 అం.వా: 6-05 వాద్యబృందం; 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం; 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7-00 తె; వా; 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 రూపకం: 7-45 సంగీత కచేరీ: హై. రిలే; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 విద్యుచ్ఛక్తి పొదుపు; 9-30 సాహిత్యసందిని ప్రసంగం; 10-00 వి. లక్ష్మీనరసమ్మ: వీణ; 10-30 అం.వా: 10-35 వాతావరణసూచన-జన గణ మన - ప్రసారసమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా: 6-45 సూక్తి ముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి; 7-00 తె. వా: 7-15 గాంధీ మార్గము; 7-45 సంగీతశకలం; 8-00 అం. వా. 8-15 హిం. వా: 8-30 జి. యస్. దంతాలే: బయాలీ; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు 1-00 వనితావాణి వి. రిలే; 1-30 అం. వా; 1-40 చిత్రసీమ; 1-50 తె. వా: 2-00 లలిత సంగీతం; 2-10 ఉ. వా: 2-20 ప్రాదేశిక సంగీత; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 5-50 వద్యపఠనం; 6-00 అం. వా.6-05 ప్రాం. వా - (ఉర్దూ) (హైద్రాబాద్, కడపటి మాత్రమే; 6-15 ప్రాం.వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7-00 తె. వా: 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 జయభేరి: రూపకం వి. రిలే; 7-45 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 సాహిత్య సందిని: ప్రసంగం; వి. రిలే; 10-00 జి. ఎస్. దంతాలే; బయాలీ; 10-30 అం. వా; 10-35 వాతావరణ సూచన - జన గణ మన - సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

476 మీ. (630 కిలో సై.)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-00 హై.ఎ.పలె; 7-45సమాప్తి

41.02 మీ (6120 కిలోసై)

8-00 హై. ఎ. పలె; 9-00 ప్రసార సమాప్తి

42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12-30 హై.ఎ.పలె; 1-00 2-10 వాద్యసంగీతం; 2-20 హై. ఎ. పలె; 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. పలె; 7-00 తె. వా; 7-15 హై. ఎ. పలె; 9-15 విద్యుచ్ఛక్తి పొదుపు; 9-30 హై. ఎ. పలె; 10-35 వాతావరణ సూచన - జన - గణ-మన-ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళ గానం; 7-00 తె.వా;(193.5 మీటర్లపైగూడా) 7-15 సంగీతపంజరి: 7-30 మ. ఎ పలె 8-00 అం.వా; 8-15 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలోసై)

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ కైయిదిగళ్; 1-00 పాశ్చాత్య సంగీతం; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

[5-30 నుండి 6-30 వరకు 60.98 మీ.గూడా]

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా; 6-05 ప్రాంతీయకైయిదిగళ్; (193.5 మీటర్లపై గూడా) 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; 6-40 విశాఖ సంగీతం; 7-00 తె. వా; 7-15 గీతమాలిక; 7-30 జయభేరి: రూపకం; 8-15 గీతమాలిక; 8-10 విశాఖ సంగీతం; 8-15 మధుర గీతం; 8-30 మ. ఎ. పలె; 8-45 విశాఖ సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-30 పాశ్చాత్య సంగీతం. 10-30అం. వా; 10-35 వాతావరణ సూచన. జన గణ మన - ప్రసార సమాప్తి.

వాయులోయం పట్ల అప్పించైనా జబ్బు లయినప్పుడు ఎంతో దాక్షిణ్య అభిప్రాయ మను ఉన్నారు.

మడమనూరులో 140 ఇళ్లు దగ్ధం; ఒక స్త్రీ మృతి

మడమనూరు, మే 15

నెల్లూరు జిల్లా, మడమనూరు తాలూకా, మడమనూరు గ్రామంలో ఈ నెల 10 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు అగ్ని ప్రమాదము సంభవించినది. ఘనమగు 140 ఇండ్లున్నూ, 50 పుట్ల ధాన్యం, 30 వాడులు, 10 కొట్టములు, 50 మగ్గములు, 3 పశువులు, పందల కొలది కోళ్ళు అగ్నికి ఆహుతి అయినవి. ఒక స్త్రీ మంటలలో కాలి చనిపోయింది. ఈ అగ్ని ప్రమాదంలో రు. 1½ లక్ష అస్తి నష్టం అయినది. తమ సర్వస్వం కోల్పోయి, ప్రజలు ప్రాణాలతో బయటపడినారు. గుహూడ నెల్లూరునుండి వచ్చి అగ్నిమాపక దళాలు మంటలు ఆర్పుటలో తోడ్పడ్డాయి. మడమనూరు చేనేత సహకార సంఘములో వస్త్రములు, నూలు, రికార్డులు పుస్తకములు కాలిపోయినవి. సొసైటీ ఆఫీసు పున్న భవనము కూలిపోయినది. సొసైటీకి సుమారు 20 వేలు నష్టము సంభవించినది, మడమనూరు పోస్టాఫీసు వీధిన్ను ఆసోసియేషన్ రికార్డు యావత్తు కాలిపోయింది. గ్రామ కరణము, మునసబుగారలు తహశీలుదారుకి అగ్నిప్రమాదంపై రిపోర్టు పంపగా తహశీలుదారు, సబ్ తహశీలుదారు 11 వ తేదీ సాయంకాలము వచ్చి అగ్నిప్రమాదము సంభవించిన గృహములను పరిశీలించినారు. ప్రజలున్నర రెండంతో మాడిపోతున్నారు. అగ్ని బాధితులకు ఇచ్చు సహాయము త్వరలో అందింపవలసిందిగా నెల్లూరు జిల్లాకలెక్టరును కోరుచున్నాడు. కాటేబెట్టు, కాటేఅకు వునితముగా ఇవ్వవలసినదిగానున్నదని రెమిషన్ ఇవ్వవలసినదిగానూ బాధితులు ప్రభుత్వాన్ని కోరుచున్నారు.

కుముదుపల్లిలో

ఈ నెల 13 న తీపువరంతాలూకా కుముదపల్లిలో మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించి వెంటనే తీపువరం ఫైర్‌స్టేషన్ ఆఫీసు ఇన్‌చార్జి శ్రీ సేవసహాయం. తమ సిబ్బందితో వచ్చి అగ్నిమాపకం యంత్రంతో సకాలములో వెళ్ళి మంటలను అదుపులోకి తెచ్చినారు. 3 పశువులు శాలలు: గడ్డివాము, ధాన్యం గాదె మంటలకు ఆహుతి అయ్యాయి. నష్టం సుమారు 5,6 వేలు దాకా ఉంటుంది.

పెద్దాపురం తాలూకాలో

1-5-66 నుండి 11-5-66 వరకు జరిగిన అగ్నిప్రమాదాలు.

5-5-66 న పెద్దాపురంలో 7 యిళ్ళు కాలిపోయి 10 కుటుంబాలకు రు. 3500 లు నష్టం వచ్చింది. 10 వ తేదీన గొల్లప్రోలులో 10 యిళ్ళు కాలి 15 కుటుంబాలు 15500 నష్టం వచ్చింది. వీరంతా చేనేత పనివారు.

అదే రోజున కందూరులో 6 యిళ్ళు కాలి 8 కుటుంబాలకు 8000 నష్టం వచ్చినది. 11 వ తేదీన రంగం పేటలో 63 యిళ్ళు కాలి 240 కుటుంబాలకు 4 లక్షలు నష్టం, అదేరోజున పుంతురులో యిళ్ళు కాలి 6 కుటుంబాలకు రు. 4000 నష్టం వచ్చింది. (వి. వి.)

గిద్దలూరు తాలూకాలో అగ్నిప్రమాదాలు; ప్రభుత్వ నిర్లక్ష్యం

గిద్దలూరు, మే 16

కర్నూలుజిల్లా గిద్దలూరు తాలూకాలో జనవరి నుండి ఈనాటి వరకూ 757 ఇండ్లు కాలిపోయినవి, వ్యవసాయ పనిముట్లు ఇట్టలు ధాన్యం కాలిపోవడంవల్ల కరువు బారుతోడు అగ్నిబాధ కలుగడంవల్ల కష్టాలు మరీ ఎక్కువైనవి. అన్నిటికంటే ఘోర ప్రమాదం 7-5-66 న రాచూపురంలో జరిగింది. 113 కొట్టాలు 4 మిద్దెలు 4 పేల రూపాయల రకమైన సోజ్లు, 30 పశువులు 100 పుట్లు ధాన్యం (700బస్తాలు) నలుగురు మనుష్యులు మరణించడంవల్ల దాదాపు 2 లక్షల రూపాయల నష్టం సంభవించినదని రెవిన్యూ అధికారులు అంధనాలు తెల్పుకున్నవి. తంగుడుతాలూకా ప్రజలనే కంచర వరచినది.

పట్టులగాయపల్లె, గుడిమెట్టు, యడవల్లి గ్రామాలనుండి రైతులు అన్నంపంచించి పంపి సకాలంలో ఆదుకున్నారు. డిప్యూటీ కలెక్టరు తాలూకా తహశీల్దారుదారు వెళ్ళి పరిస్థితులను తెలుసుకొని రు 400 ల విలువ చేయు బియ్యం చిరితంగా నష్టాలు చేశారు. త్వరలో 100 బస్తాల బియ్యం. 100 బస్తాల జొన్నలు తెప్పించి ఇస్తామని రైతులకు త్వరలో అప్పులు ఇప్పించగలమని హామీ నిచ్చారు. రాధలిక్ పడగుగుపుగారు 20 బస్తాలు గోధుమరవ్వ నష్టాలు చేశారు. గిద్దలూరు తాలీయ సమైక్యతా సంఘం (కమ్యూనిస్టులు జనసంఘ సభ్యులు. ఇతర అభ్యుదయ రాయుడులు) వారు 8 చీరలు 15 పంచలు 5 జతగెనులు 5 అక్షతంచెలు 11 రవికెలు 7 టాల్కాలు 2 పై పంచలు 20 బాటిళ్లు 4 బస్తాల బియ్యము గిద్దలూరులో వసూలుచేసి పేదలకు పంచి అప్పు కృషి సల్పినారు. దిగువమెట్టలో యుండె పారెడు హుపుపాంత్రాల్లట్లు 2 లారీల మెట్టుల నష్టాలు చేస్తామని వాగ్దానం చేశారు. ఏమైనప్పటికి జరిగినష్టానికి అందించిన సహాయం అతి స్వల్పంగానైనా లాంగ్ శ్రేయోభిలాషులందరూ ఉదారంగా ధాన్యం, బట్టలు నష్టములు చేసి సోదర రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

నాలుగుమాసములలో 27 గ్రామాలలో 757 ఇండ్లు కాలిపోవడం 601 ఇండ్లకు 22610 లు ప్రభుత్వం మంజూరు చేయడం ఇంగా 156 ఇండ్లకు ఇవ్వవలసియున్నది. వచ్చే వచ్చే ఇలాంటి సమస్యలు కలుగకుండా జిల్లా అధికారులు మంచికర విధానంతో మెలగాలని రైతులు అభిప్రాయపడుతున్నారు.

తాలూకాలో తాత్కాలికంగానైనా చేసిన కాలంలో అగ్నిప్రమాదకయంత్రములనెలకొల్పి రైతులకు ధన జన పశువుల నష్టాలు కలుగకుండా ప్రభుత్వానికి వేలరూపాయలు నష్టం కలుగకుండా శ్రద్ధవహించాలని విజ్ఞప్తిచేస్తూ జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ సుబ్బారావు ఒక ప్రకటన చేశారు.

అగ్ని ప్రమాద రక్షణ చర్యలు

రాజమండ్రి యువజన సంఘ మెమొరాండం

రాజమండ్రి, మే 15

ఈనెల 12 వ తేదీన రాజమండ్రి పట్టణ యువజనసంఘం తరపున శ్రీ యు. టి. లు తె. అప్పారావు, సత్యారావు చెల్లా రావు, వరదా బ్రహ్మానందంగారలు సబ్‌కలెక్టరును అగ్నిప్రమాద రక్షణకు చర్యలు తీసుకో వలసిందిగా మెమొరాండం ఇచ్చారు.

"పట్టణంలోని అన్ని ప్రాంతాలలోని ఎ. ఆర్. పి. కుండీలను నీటితో నింపాలి. మునిసిపల్ నీటి లారీలను సర్వదా నీటితో నింపి సిద్ధంగా వుంచాలి. ఆలకట్టరోడు, ఇనీస్ పేట, గోదావరిగట్టు, గోసంరక్షణపేట తర్పిపేట, బ్రాడిపేట, మంగళూరుపేట, తుమ్మలాపుకంచాలపేట, నెహ్రూనగర్, కోటిలింగాలపేట, ఓటలంక వగైరా ప్రాంతాలలో నీటివసతి ఏర్పాటు చేయాలి. అగ్నిప్రమాద నివారణ చర్యలు జాగ్రత్తలను గురించి పబ్లంలో బిరిగా ప్రచారం చేయాలి, పోలీసు, హోంగార్డు దళాలను "సంసిద్ధంగా వుంచాలి, పట్టణంలోని అధికార, అనధికార ప్రముఖులూ వివిధ రాజకీయ పార్టీలవారి సహకారం ఏర్పాటు చేసి రక్షణచర్యలు తీసుకోవాలి.

మంగళవారపు పేటలో "పటుంబనియం త్రణ" కేంద్రాన్ని ఏర్పరచాలని, కుటుంబ సంఖ్యను బట్టి బియ్యం యివ్వాలనీ, పాపుకు ఇస్తి బియ్యం కాస్తలని ప్రత్యేకించి ఆపేషాలా ఎంలో సబ్ కలెక్టరును కోరాం.

సబ్ కలెక్టర్ తగు చర్యలు తీసుకో గలనని చెప్పారు. (వి.వి.)

యువజన సంఘంచే అగ్ని బాధితులకు భోజన సదుపాయాలు

విజయవాడ, మే 15

విజయవాడ 24, 25 వార్డులలో అగ్ని బాధితులకు దుర్గాగోపురం యువజన సంఘం వారి ఆధ్వర్యాన మే 12, 14, 15తారీఖులలో వంటచేసి భోజన సదుపాయం కల్పించబడింది. 12 తేదీన దుర్గాగోపురం పంచాయతీ ద్వారాను, 14 వ తేదీన శ్రీ వీరకూటేశ్వరి రంగారావుగారి ద్రవ్య సహాయము చేతను, 15 వ తేదీన శ్రీ పోతిన వెంకటేశ్వరావు, శ్రీ పోరెన ప్రభాకరావు, శ్రీ పోరెన కొండలరావు, అన్నపరెడ్డి నాగిరెడ్డి, అప్పాజీ కృష్ణమూర్తి ప్రభృతుల సహకారముతో దుర్గాగోపురంలో వంటలు చేసి భోజన సదుపాయములు చేసినారు.

హైదరాబాద్‌లో మే 9 వ తేదీన భారత చెకోస్లోవాకియా సాంస్కృతిక సంఘం అధ్వర్యాన నిర్వహించబడిన జెకోస్లొవాకియా 21 వ జాతీయ దినోత్సవం సందర్భంగా తీసిన చిత్రాలు: (1) నగరంలో పాల్గొన్న భారత దేశ విద్యుత్పరికరాల కర్మాగారపు జెక్ సాంకేతిక నిపుణులు కుటుంబ సభ్యులు (2) ప్రేక్షకులలో ఒక భాగం, క్రీయులు మధ్యం మొహిద్దీన్, జోళ్ళపట్ల సత్యనారాయణ గారనున్నారు. (3) నగరంలో తన్నవనిస్తున్న దుబ్బు అతిథి సంత్రి శ్రీ చెన్నారెడ్డి, కూర్చొన్నది. జెక్ వాణిజ్యసంస్థ జెక్నో ఎగ్స్‌పోర్టు స్థానిక ప్రతినిధి శ్రీ వి. జి. స్నిక్.

మదాసులో సోవియట్ సంస్కృతి బృంద ప్రదర్శనలు

మద్రాసు, మే 15

సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం మొన్న సాయంకాలం మద్రాసులోని విల్లింగ్ డియేటరులో ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శన మరపురానిది. వారు తమ సంగీతంలోనూ, నృత్యాలలోనూ ప్రేక్షకులను సంతసపరచారు.

ప్రతినిధివర్గ సభ్యులలో అందరికంటే చిన్న వయస్కుడు అయిన రదమన్ మరియోవా, 'గ్రాసెల కాపరి' తదితర జానపద నృత్యాలలో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నది. ప్రఖ్యాత అజర్‌బైజాన్ గాయకుడైన రదిక్ బైబులోవ్, తమ మధుర సంగీతంలో ప్రేక్షకులను మైమరపింపజేశారు. తజిక్ గాయకి షోయిస్తా ముల్లజనోవా హృదయ తమ గేయాలలో ప్రేక్షకుల నుద్రూతులుగాంచింది. సంప్రదాయకమైన తజిక్‌స్టాన్ జాతీయ దుస్తులను ధరించివచ్చి. అమె ఆ పాటలను ఎంతో హాయిగా పాడి వినిపించింది. అప్రదర్శనకు అధ్యక్షత వహించిన గౌరవనీయులు ప్రధాన న్యాయమూర్తి శ్రీ అనంతనారాయణ్, కార్యక్రమానంతరం ప్రసంగిస్తూ సోవియట్ అతిథులు ఇచ్చిన ప్రదర్శనలు అద్భుతంగా వున్నాయని అవి మరపురానివని ప్రశంసించారు.

మరోసారి తన నృత్యాలలో ప్రదర్శించిన హావభావాలు నిజంగా అద్భుతం. ప్రేక్షకులు అనేకసార్లు హర్షధ్వానాలు చేశారు.

ప్రఖ్యాత సినీసంగీత దర్శకులైన శ్రీయుతులు దేవన్, నౌషధ్యగారికి ప్రేమతో సుశీల, కుమారి ధారత తమ పాటలతోనూ, నృత్యాలతోనూ సోవియట్ అతిథులను అనందపరిచారు.

తమిళనాడు ఇన్సూన్ అధ్యక్షులైన డా. నటరాజన్, సోవియట్ అతిథులను జ్ఞాపకార్థం దీపపు నెమ్మెలనూ, చందన గంధం పూసలతో కట్టిన హారాలనూ బహూకరిస్తూ, మన రెండు దేశాల మధ్యనున్న స్నేహం చిరస్థాయిగా వుండాలి. ఈ చందనగంధపు పూసల లాగానే ఎల్లప్పుడూ ఆత్మీయతతో మనం నిస్తూ వుండాలి అని అన్నారు.

ఆతిథులందరూ ఇష్టపడి లేకపడలతో మాట్లాడుతూ, సోవియట్ ప్రతినిధివర్గ నాయకులైన శ్రీ అబుతపుతోవ్, జాతీయ కళలు, సాంస్కృతిక అంతర్జాతీయ స్థాయిసమస్యలపట్ల అవగాహనగా కళారంగంలో ఒక దేశం సాధించిన విజయాలను గురించి ఇతర దేశాలు తెలియాలని, వారు మన వాటిని అడిగి తెలుసుకున్నారు, నెమ్మ సాహిత్యాన్ని ఇతర అభ్యుదయకరమైన రచనలను ప్రోత్సహించవలసిన ప్రజలలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుటకు కోసం అలాంటి సాహిత్యాన్ని నిర్మాణించాలని అన్నారు.

ప్రతినిధివర్గంవారు కలకత్తాకు వెళ్ళారు.

నాటక ప్రదర్శన, అభినయ రీతులు స్వయం ప్రతిభా వ్యుత్పత్తులు కల్గియుండాలి

అవి సినిమాల ననుకరించరాదని పెదనందిపాడు నాటకపోటీలలో రచయిత శ్రీ బి. శివరామకృష్ణ సూచన

పెదనందిపాడు, మే 15

'సినిమాలను దృష్టిలోపెట్టుకొని కాకుండా నాటక ప్రదర్శనలు, అభినయరీతులు స్వయం ప్రతిభా వ్యుత్పత్తులు గలరీతిలో సాగాలని అప్పుడే అవి ప్రజాను రంజకత్వాన్ని పొందగలవని' పెదనందిపాడు విజయ ఆర్ట్సు అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించబడిన ద్వితీయ నాటక కళా పరిషత్తు పోటీలలో బహుమతి ప్రదానం చేస్తూ, అధ్యక్షత వహించిన, సినిమా రచయిత శ్రీ బొల్లిముంత శివరామకృష్ణగారు సూచించారు.

గుంటూరుజిల్లా పెదనందిపాడు విజయ ఆర్ట్సుఅసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించబడిన ద్వితీయ నాటక కళాపరిషత్తు ఆదం పోటీలు మే 6 వ తేదీన ప్రారంభమై 10 వ తేదీన ముగిశాయి.

5 వ తేదీన అధ్యక్షుడు కవి శ్రీ గడ్డెల పుల్లారెడ్డిగారి ప్రారంభోత్సవంతో ప్రారంభము కావలసిన పోటీలు ఆ రోజు వర్షం వలన ఆగిపోయి 6 వ తేదీ నుండి ప్రారంభమైనవి. ఈ పరిషత్తులో విజయవాడ, గుంటూరు, వినుకొండ, పేట, దాచేపల్లి, తెనాలి, ఉగిరాల, తీరాల, పుంగళగిరి, మొదలైన పట్టణాలవి, అలాగే ఆదం పోటీలలో ఆర్. టి. సి. లేపల్లె తాలూకా దావ్, గుంటూరు మొదలైనవి వచ్చి పాల్గొన్నారు. 10వ తేదీనాటికి పోటీలు ముగిసినవి 10వ తేదీన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానము చేయబడు అధ్యక్షుడు కవి, సినిమా రచయిత శ్రీ బొల్లిముంత శివరామకృష్ణగారు చెప్పారు. బహుమతి ప్రదానమునకు ముందు శివరామకృష్ణగారు ఉపన్యసించారు. నాటకకళను, సినిమా కళను తేడాను గురించి మాట్లాడుతూ నాటకములో నటించాలంటే నటులకి చాలా కష్టమైనది. అందుచే నైపుణ్యమూనీ, అలాగే మూడు గంటలు రాణించకపోతే మూత్రమే ప్రేక్షకులు ఎదురు ప్రదర్శించవలసిని వస్తుందని అది అనుదినము దాగుకొనుచున్నది. ఓడగానున్న ఆ పరిస్థితులపై ఆ ప్రదర్శన పరిణామ ఆధారపడి ఉండుచుందనిఅన్నారు. సినిమాలో అయితే చెడ్డ చెడ్డ హీరోలంతే 6, 7 సార్లు తరచు చేస్తూ తీసుకొనవలసివస్తుంటున్నారు. అలాగే ప్రకృతిని దృష్టిలోపెట్టవలసివచ్చినపుడు ఆ దృశ్యాలన్నీ కళ్ళకు గట్టినట్లు ఫొటోగ్రఫీ ద్వారా చూపించగలరని, అలాగే ఒక స్త్రీ బాధను చూపించవలసి వస్తే అనేక సుఖదుఃఖములను చూపించవలసి వచ్చునటలాంటి దృశ్యాలను మాత్రం ప్రేక్షకులు నిలి చెక్కిళ్లకు మైమరచి పోతారని, అలాంటివి నాటకములలో అసాధ్యమని అన్నారు. నాటక రచనలలో ఉన్నలోపాలను గురించి మాట్లాడుతూ, మన నాటకాలపై పాశ్చాత్య పద్ధతుల ప్రభావము ఎక్కువగా వచ్చుచున్నదని, మన భారతీయ సంస్కృతి పూర్తిగా లోపిస్తున్నదనిఅన్నారు. మనకు కావలసినంత సంస్కృతి ఉంటే మన రచయితలు దానిని చదవి, యితరులేగాక నవలలు ప్రాచుర్యమగా చెప్పుకొని నాటకాలు వ్రాస్తున్నారని, అందువలన అవి ఎక్కువ ప్రజాదరణపొందుచరిత్రకోసున్నాయనుకొంటున్నారు. అలాగే రచయితలు ఎక్కువ నాటకాలే కవిదారులు, కళాకారుల బాధలను వ్యక్తము చేయుటకుపరిశ్రమపైకోయునదని, దానిచుట్టూనే నాటకాలు ఉండుచున్నాయనుకున్నారు. ఇకప్రజల బాధలు ఏమీ లేనట్లున్న ఈ దైనందినజీవితప్రజలు మన నాటకాలను ఆదరించుట లేదని అన్నారు. ప్రజలలోకి నాటకమువోయి కళుపు, కళాకారులను ఆదరించవలయు నన్నారు. ఆధ్యాత్మ ప్రకారంగా నాటకరచనయు నన్నారు. పద్యాల డ్రామాలలో ఏమీ లేక పోయినా, ప్రజలు రెండు పద్యాలు పాడితే అనందపడుచున్నారనీ, వాటి వారి అభిరుచి మనుసరించి మన పశాకర్తవ్యమును నుడుచుకోవాలని అన్నారు. అలాగే యువకులు నాట్యమందు గుంటూరువారి "పునర్జన్మ," నూరి దాసన్నయ్య ఎం. ఎస్సి. గారిచే (75 రూపాయలు నగదు మరియు వెండికప్పు). ఉత్తమ నటోపనటులు: యువజన నాట్యమండలి గుంటూరువారి "పునర్జన్మ" నాటకములో మహాపాత్రధారి శ్రీ యం. జె. మోహనరావు.

నాటకంలో బహుమతులు: ఉత్తమ ప్రదర్శన: ఆంధ్ర ఆర్ట్స్ థియేటర్సు విజయవాడవారి "వాన మెసిసి," (శ్రీ వెంనేని వీరయ్యచౌదరిగారిచే సమర్పించిన 100 రూపాయలు నగదు మరియు వెండికప్పు). ఉత్తమనటుడు రవీంద్ర ఆర్ట్సు థియేటర్సు నాట్యమండలివారి "మగ" నాటకంలో గుడ్డివాడి పాత్రధారి శ్రీ టి. ఎస్. ఎస్ మూర్తి. ఉత్తమనటి: జయంతి నాట్యమండలి గుంటూరువారి "అనుమానం" నాటకంలో శ్రీమతి పద్మజ. ఉత్తమ ద్వితీయ ప్రదర్శన: వెంకటేశ్వర ఆర్ట్ థియేటర్స్ గుంటూరు వారి "పరిష్కారం" (35 రూపాయలు నగదు మరియు వెండికప్పు)ఉత్తమనటోపనటులు: యువజన నాట్యమండలి గుంటూరువారి "పునర్జన్మ," నాటకములో పాత్రధారి శ్రీ యం. జె. మోహనరావు.

నాటకంలో బహుమతులు: ఉత్తమ ప్రదర్శన: ఆంధ్ర ఆర్ట్స్ థియేటర్సు విజయవాడవారి "వాన మెసిసి," (శ్రీ వెంనేని వీరయ్యచౌదరిగారిచే సమర్పించిన 100 రూపాయలు నగదు మరియు వెండికప్పు). ఉత్తమనటుడు రవీంద్ర ఆర్ట్సు థియేటర్సు నాట్యమండలివారి "మగ" నాటకంలో గుడ్డివాడి పాత్రధారి శ్రీ టి. ఎస్. ఎస్ మూర్తి. ఉత్తమనటి: జయంతి నాట్యమండలి గుంటూరువారి "అనుమానం" నాటకంలో శ్రీమతి పద్మజ. ఉత్తమ ద్వితీయ ప్రదర్శన: వెంకటేశ్వర ఆర్ట్ థియేటర్స్ గుంటూరు వారి "పరిష్కారం" (35 రూపాయలు నగదు మరియు వెండికప్పు)ఉత్తమనటోపనటులు: యువజన నాట్యమండలి గుంటూరువారి "పునర్జన్మ," నాటకములో పాత్రధారి శ్రీ యం. జె. మోహనరావు.

ఉపాధ్యాయుల సమ్మె సన్నాహం

(3 వ పేజీ తరువాయి)

పెట్టాలనీ, ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి ఉపాధ్యాయులకు యితర ఉద్యోగులకు వేతనాలు పెంచాలనీ నెలకు 30 రూపాయల వంతున కరువుభత్యం యివ్వాలని ఉద్యోగాలకు భద్రత కల్గించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఇంతో అమెరికన్‌పాండేషన్‌నునిరసిస్తూ తీర్మానం చేశారు. అత్యవసర పరిస్థితి రద్దు కావాలనీ తీర్మానించారు. అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ అధ్యక్షస్థానంలో వున్న భారతదేశం విరుద్ధాంతంపై వహించవలసిన పాత్రనుగురించి యింకొక తీర్మానం చేశారు.

కళాశాలలు, విశ్వ విద్యాలయాల ఉపాధ్యాయుల సంఘాలన్నీ ఒకే వర్గం క్రింద చేర్చాలని కళాశాల ఉపాధ్యాయులు తమ ఆందోళన నను కొనసాగిస్తున్నారు. పరీక్షలను బహిష్కరించాలన్న తమ నిర్ణయాన్ని యీ ఉపాధ్యాయులు ఉపసంహరించుకొన్నారు.

స్వయంచాలక యంత్రాల వ్యతిరేక ప్రదర్శన

పరిశ్రమలలో స్వయంచాలక యంత్రాల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ కలకత్తాలో రాజసుబోధ పబ్లిక్ స్క్వేర్‌లో బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. రాష్ట్రమంతటి ప్రాంతాల నుండి పూలేగింపులుగా వచ్చి ప్రజలు ఈ బహిరంగసభలో పాల్గొన్నారు. సభకు నరేష్‌పాల్ అధ్యక్షత వహించారు.

జీవిత భీమా కార్పొరేషన్‌లోనేగాక, ప్రభుత్వ శాఖలలోనూ, వాణిజ్యసంస్థలలోనూ బ్యాంక్‌లలోనూ, భీమా కార్పొరేషన్‌లోనూ, ఇతర సంస్థలలోనూ, విద్యుత్ గణాంక యంత్రాలను ప్రవేశ పెట్టడంవల్ల భారీఎత్తున జరిగే రిట్రెంచ్ ప్రయోగాన్ని ప్రసంగకులు వెల్లడించారు.

పరిశ్రమలో విద్యుత్ గణాంక యంత్రాల ప్రవేశానికి వ్యతిరేకిస్తున్న ఉద్యమాన్ని గురించి ప్రసంగంలో తెలియజేశారు.

ప్రభుత్వం ఇలాంటి విధానాన్ని పూర్తిగా విడనాడాలని డిమాండ్ చేశారు. విద్యుత్ గణాంక యంత్రాలను దిగుమతి చేసుకోనివ్వకూడదనీ. ఇందువల్ల విదేశ మారక ద్రవ్యం పరిస్థితి సంకటంగా తయారవుతుందని అన్నారు.

ఇందుకై ప్రభుత్వం వెంటనే ఆదేశం ఇవ్వాలని తెలిపారు. భారతదేశంలో ఇలాంటి స్వయం చలిత యంత్రాలను ఉత్పత్తిచేసే బందుకు విదేశ సంస్థలకు యిచ్చిన లైసెన్సులను వెంటనే రద్దుచేయాలని తీర్మానించారు.

'డివిజనల్ అక్కౌంటెంట్లు వేతనాలు హెచ్చించాలి'

మహాసభ తీర్మానం

హైదరాబాదు, మే 14

ఈనెల 8 వ తేదీన ఆంధ్రప్రదేశ్ డివిజనల్ అక్కౌంటెంట్లసంఘ ఏడవ మహాసభ హైదరాబాదులోజరిగింది. 1966-67 సంవత్సరానికి అధ్యక్షుడు శ్రీ ఎ. సుబ్బారావు, ఉపాధ్యక్షుడు శ్రీ కంఠంపాటి సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ బి. వి. సుబ్బారావు, సంయుక్త కార్యదర్శి శ్రీ కె. కోదండరామయ్య, కోశాధికారి శ్రీ మహమ్మద్ ఆరీఫుల్లా, కార్యవర్గ సభ్యులుగా వివిధ జిల్లాలనుండి 10 మందిని ఎన్నుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ శ్రీ ఆర్. వి. రంగా ప్రారంభోత్సవం చేశారు. సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ శ్రీ యస్. యస్ అహమ్మద్ ఉపన్యాసం యిచ్చారు.

కేంద్ర ప్రభుత్వం అమలుపరిచిన వేతన సంబంధ నిర్ణయక ప్రకారం డివిజనల్ అక్కౌంటెంట్లు పోరాడారు. వేతన స్కేలును హెచ్చించాలని సెంట్రల్‌గ్రేడ్ పోస్టులను ఆమలు జరపాలని కోరుకూ తీర్మానం చేశారు.

డివిజనల్ అక్కౌంటెంట్లు పబ్లిక్ పద్దుల శాఖ అక్కౌంట్లకు వెన్నెముక వంటివారనీ, వారు తమ కర్తవ్యాన్ని ప్రశంసనీయంగా చేస్తున్నారనీ, దాక ముందుకూడా అదే విధంగా వారు కర్తవ్యాన్ని కొనసాగించాలనీ అకౌంటెంటు జనరల్ విజ్ఞప్తిచేశారు.

ఇంకా పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించవలసి ప్రయత్నిస్తానని అక్కౌంట్సుసర్వీసు డివిజనల్ అకౌంటెంట్సు చేస్తున్న కృషి అభివృద్ధికరంగా వుందనీ సీనియర్ డిప్యూటీ అకౌంటెంటు జనరల్ ప్రకటించారు.

మద్రాసు, ఒరిస్సా సంఘాల ప్రత

విదేశీ రుణభారం పెరుగుదలకు పార్లమెంటు సభ్యుల ఆందోళన

ఇదే కొనసాగితే పది పన్నెండేళ్ళలో దేశం దివాలా తీస్తుందని శ్రీమతి రేణూ హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 17

భారతదేశంమీద విదేశీ రుణభారం పెరిగి పోతున్నందుకు నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు పార్టీ విభేదాలతో నిమిత్తం లేకుండా ఎంతో ఆందోళన కనబరచారు.

గతవారం ప్రణాళికాసంఘ్రి శ్రీ అశోక్ మెహతా తన వాషింగ్టన్, అట్లాంటా యాత్రలను గురించి లోక్‌సభలో చేసిన ప్రకటనపై కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణూ చక్రవర్తి ప్రారంభించిన చర్చలో పాల్గొంటూ పలువురుసభ్యులు అ ఋణం దుర్భరంఅయి, దేశ భవిష్యత్తుపై, దాని ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యానికి ప్రమాదకరంగా పరిణమించగలదనే భయాన్ని చెలిబుచ్చేరు.

ప్రతిచిన్న పనికి విదేశీ సహాయం కోసం వెంపర్లాడే ధోరణిని మానుకోవాలని చాలమంది హెచ్చరించారు.

దేశంలోని వనరులను, పారిశ్రామిక, మనుష్యశక్తి వనరులను పెంపొందించి, పుష్కలంగిండకోవడంకు గట్టి ప్రయత్నం చేయాలన్నారు. వ్యాపకాయక, పారిశ్రామికోత్పత్తులను పెంపొందించుకోవాలన్నారు.

చర్చను ప్రారంభిస్తూ శ్రీమతి రేణూ చక్రవర్తి ఇల్లా అన్నారు.

"శ్రీ మెహతా తమ ప్రకటనను ప్రారంభిస్తూ కొన్ని మాటలు వాడారు. అవి అనుమానాలకు, సందేహాలకు కారణం అవుతున్నాయి. వానిలో ఒకటి "ఎనక సీట్‌లో కూర్చుని కారులోంచడం" అనేది.

"ఇటీవల కంట్రోళ్ళు రద్దుపరచాలనీ, విదేశీపెట్టుబడిదారులకు విశేష సౌకర్యాలు కలిగించాలనీ ప్రభుత్వం ఆలోచిస్తూంది. మద్రాసు ఎరువుల ఫ్యాక్టరీ వరతులను యిందుకు పుదాహరణగా పేర్కొనవచ్చు.

"ప్రణాళికను రూపొందించేముందు ప్రతిపక్ష పార్టీలను సంప్రదించేవారు ఒకప్పుడు. రెండో ప్రణాళిక విషయంలో అదే జరిగింది.

"ప్రణాళికనుగూర్చి పార్లమెంటుకి ఏమీ తెలియకపూర్వమే ప్రపంచబ్యాంకు వంటి దేశాంతరసంస్థలు దాని ముసాయిదాను చూపెడుతున్న ఈనాటి ఆనాటిపరిస్థితులుహా చాలా వ్యత్యాసం వుంది.

"వెనుకసీటులో కూర్చుని కారు రోలడం" అనడంలో శ్రీ మెహతా వుద్దేశం ఏమిటో గాని, నిజానికి ఈ దేశ వెనక సీటులో వుండి భారతీయ ఆర్థిక విధానాన్ని వారు శాసిస్తున్నారనడానికి వేరే పుదాహరణ అవసరంలేదు.

"నాలుగో ప్రణాళికను ప్రకటించిన తరువాత పార్లమెంటుకు చూపకపోవడం దాని హక్కుల్ని హరించడమే. ఆ విధంగా హక్కుల్ని హరిస్తూండడాన్ని సహించబోమని ఈ సభ స్పష్టంగా తెలుపాలి."

దేశం యిగుచ్చుకోళ్ళకి అనుగుణంగా, దానికి లోబడి విదేశీయులకు చేయాలంటూ నియమ ఆగస్టులో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి చెప్పేరు. అని ఆమె పుదాహరించారు.

ప్రణాళికనుంచి ప్రణాళికకు దాని మొత్తం వ్యయంలో విదేశీయుణ భాగం పెరుగుతూ వస్తున్నదనీ, మూడవ ప్రణాళిక వ్యయంలో 22.3 శాతం ఈ విదేశ ఋణమనీ ఆమె లెక్కలను పుదహరించారు.

"ఈ విధంగా అయితే ఆరో పంచవర్ష ప్రణాళిక నాటికి భారత దేశం దివాలా తీస్తుంది. ఏటా తీర్చవలసిన అసలు, వడ్డీల మొత్తం జాతీయాదాయాన్ని మించిపోతుంది.

"విదేశాలనుండి ఋణాలు తీసుకోవడం తప్పనాడు. కాని, వెనుకముందు చూసుకోకుండా ఋణంచేయడం ఎంతో ప్రమాదం. విదేశీఋణాలపై పార్లమెంటు గరిష్ఠ పరిమితిని నిర్ణయించడం అవసరం.

"దిగుమతులపై ప్రత్యామ్నాయాలను వెదికే కార్యక్రమాన్ని భారీగా జరపవలసి. శ్రీ మెహతా తమ పుపన్యాసంలో దిగుమతులపై హెచ్చుసౌకర్యం కలిగించేటట్లు సూచించారు. దానివలన దిగుమతుల ప్రత్యామ్నాయ పథకం దెబ్బతింటుంది."

తన ప్రకటనమీద రెండు గంటల కాలం జరిగిన చర్చకు శ్రీ అశోక్‌మెహతా సమాధానం యిస్తూ దేశ ఆర్థికవ్యవస్థ స్వరూపాన్ని మార్చడం ద్వారా భారతదేశం త్వరగా నవ సమాజ వ్యవస్థవేపు పురోగమించడానికి కృతనిశ్చయ చేయవలసి, దానికి ప్రాక్పశ్చిమ రాజ్యాలు ప్రోత్సాహం యిస్తున్నాయనీ అన్నారు.

శ్రీ మెహతా ఒక అరగంటసేపు పుపన్యసించారు. నాలుగో ప్రణాళికకు నలభయ్యో నిమిది వందల కోట్ల రూపాయలు విదేశీ సహాయం కోసం ప్రయత్నించడాన్ని సమర్థించుకొంటూ యిల్లా అన్నారు.

"దేశం అభివృద్ధి క్రమమార్గంలోవుంది. ముందుకు దారితీయుకొని పోవాలి. అభివృద్ధి వేగం నాలుగో ప్రణాళికలో అరు శాతం పెరుగుతే తప్ప సామాజిక న్యాయం చేకూర్చడం సాధ్యంకాదు. భారతదేశం యొక్క ప్రాతంత్ర వ్యవస్థనూ కాపాడలేం. మనం పవిత్రంగా భావించే స్వాతంత్ర్యాన్ని కోల్పోయిన్నట్టే. ఆ సమయంలో శాంతిభద్రతల్ని బలపరచడానికే భారత్ కృషిచేసిన. తన జాతీయప్రయోజనాలను నష్టకరంగా వ్యవహరించడు."

"ఇండియా, పాకిస్తాన్, యుగోస్లావియాలు ఒకే విధమయిన దృక్పథాన్ని కలిగివున్నాయి. ఈ సమావేశం అ దేశాల మధ్య సామరస్యాన్ని దృఢపరుస్తుంది. ప్రపంచ వ్యవహారాలు దాని క్లిష్టంగావున్న ఈ దశలో శాంతిని, స్వాతంత్ర్యాన్ని, తటస్థతను బలపరచే శక్తులను అది తోడ్పడుతుంది. ఈ మూడు ప్రభుత్వాల మధ్య సంప్రదింపులు జరిగినాక, ఆ ప్రభుత్వాధినేతల సమావేశం ఉపయోగకరంగా వుంటుంది అని భావించడమైంది. బాక్సు అరబ్ రిపబ్లిక్ యుగోస్లావియాలు నిజంగానే తటస్థరాజ్యాలు. అది ఇండియాతో దాదా స్నేహంగా వుంటున్నాయి. తత్వాతిరేకమయిన అభిప్రాయాన్ని నేటి పుదలు సమర్థించడంలేదు.

"అనేకమంది అధికారులతో మాటనంగా స్వాతంత్ర్యం పొందిన రాజ్యాలలో అత్యధిక భాగం తటస్థ విధానాన్ని అనుసరిస్తూ కాంతి, అంతర్జాతీయ సౌహార్దాలకు ఎంతో దోహదం చేస్తున్నాయి. శాంతి, తటస్థ విధానాలకు దోహదం చేయడంలో విశేషంగా కృషి చేస్తున్న వానిలో ఇండియా, యుగోస్లావియా, బాక్సు అరబ్‌రిపబ్లిక్‌లకు ప్రముఖ స్థానం వుంది.

"అధ్యక్షులు టిటో, నాజర్, శ్రీ జవహర్‌లాల్ ఇటీవలకలో మూడు వ్యాసాలు వ్రాసారు. కైరోలో సమావేశమయ్యారు.

"కైరో మహాసభ అనంతరం, మధ్య మధ్య జరిగిన రాజ్యాల సభ జరగాలనే మాట వినిపిస్తూనే వుంది. కైరో మహాసభ వంటిది వేరొకటి ఏర్పాటు చేయాలంటే చాలా ఇబ్బందులున్నాయి. వాటిని అందరూ గమనించారు. యుగోస్లావియా ప్రధాని అ మధ్య భారత దేశానికి వచ్చినప్పుడు కొద్ది ముఖ్యరాజ్యాల అగ్రనాయకులతో సమావేశం జరపడంలోని అవశ్యకతను గురించి ఆలోచించేరు. అంతర్జాతీయ సమస్యలపై అభిప్రాయ వినిమయానికి అటువంటి సమావేశం అవసరమని భారత ప్రధాని అభిప్రాయపడ్డారు.

(శ్రీ హిరేన్ ముఖర్జీ (రమ్యూ) పాకిస్తాన్‌లోనూ, చైనాలోనూ భారతదేశం తగవులు పరిష్కారం కాకపోవడం వలన భారతదేశం ఆర్థికాభివృద్ధికై సాగిస్తున్న ప్రయత్నాలు దెబ్బతింటున్నాయనిచెప్పారు. తటస్థరాజ్యాంగా దాని ప్రాముఖ్యం కూడా దెబ్బ తింటుంది. అందుచేత ఈ అగ్రనాయక సమావేశంలో చైనా, పాకిస్తానులతో ఏర్పడిన చిక్కుల్ని పరిష్కరించుకొనేటందుకు భారత దేశం దౌత్యపరంగా కృషిచేస్తుందా? అని అడిగారు.

శ్రీ స్వరణ్‌సింగ్: అంతర్జాతీయ సమస్యల్ని చర్చించేటందుకు ప్రభుత్వాధినేతలు స్నేహపూర్వకంగా సమావేశం జరుపుకున్నప్పుడు వారు ఏ విషయాన్నయినా చర్చించవచ్చును. దాని తన ఇరుగు పొరుగులలోవున్న తగవులను భారతదేశం ఆ సమావేశంలో చర్చకు తేవడం సముచితమేనా? చర్చించవలసినవి, మన అభిప్రాయాలు తెలుపవలసినవి అర్థవంతంగా వుంటే, దాని ఇల్లాంటి సమావేశాల ఉద్దేశం అల్లాంటి సమస్యల పరిష్కారంకాదు."

తన తటస్థవిధానాన్ని అనుసరించడంలో భారతదేశం అటు అమెరికాపైనో, ఇటు సోవియటుపైనో మొగ్గరేదన్నారు.

"భారతదేశం నిజంగా తటస్థరాజ్యమూ, స్వతంత్ర రాజ్యమూను," అన్నారు.

సాదిక్ ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, మే 17

కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ తమోజు ఢిల్లీ వచ్చారు. నిన్న హత్యా ప్రయత్నానికి గురయిన ఆయనకు పాలంవిమానాశ్రయంలో పలువురు మిత్రులుఘనంగాస్వాగతమిచ్చారు.

కాశ్మీరులోని తనపై ప్రమాణంచిన గ్రెనేడ్ నాలుగుసంటు అడుగుల దూరంలో పేలిందని ఆయనచెప్పారు.

తన జీప్ చాలా కార్లమధ్యన వుందని, జీప్ దిగి నడవని వెళుతుండగా తన వెనుక ప్రేలుడు జరిగిందని, ఒకరోజంపూలో దాణసంచా కాల్చుతున్నందున గ్రెనేడ్ పేలిన సంగతిని తాను గమనించలేదని, తర్వాత సభ జరుగుతుండగా తనకా విషయం తెలియచేయబడిందని అన్నారు'

ఉక్కుపై కంట్రోళ్ల రద్దుకు సిఫారసు

న్యూఢిల్లీ, మే 17

నూతన పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచన చేసే ముందు పార్లమెంటరీ పరిశీలన కమిటీ ఉక్కు రకాల వంటివి, ప్రభుత్వ ఉక్కు కంట్రోళ్ళు విధానం, జాయింట్ స్టాండ్ కమిటీ పనితీరు మొదలగు అంశాలపైన పరిశీలన జరిపింది.

వంటివి పరిశ్రమ విషయమై జాయింట్ స్టాండ్ కమిటీ పూర్తి నాత్మక పరిశీలనం సాగించాలని సూచించింది.

ఈ నూతన పద్ధతిని జూలై నెలలో ప్రారంభించాలని, దశ నిర్ణీత సమయంలో దీని వివిధ స్థాయిలను అమలుచేయాలని తెలిపింది.

దీని క్రింద 1967 ఏప్రిల్ నెలనుండి వివిధ రకాల దాదులను సక్రమంగా ప్రారంభం కావలసి వుంటుంది.

రాష్ట్రాలు సమయంచేసే కోటాలను హామీ లనించాలని కమిటీ సూచించింది.

కార్పొరేషన్‌కు బియ్యం సరఫరా బంద్ : కృష్ణాజిల్లా మిల్లర్ల నిర్ణయం

విజయవాడ, మే 17

ఆహార కార్పొరేషన్‌కు బియ్యం సప్లయిలు నిలిపివేయ వలసిందిగా కోస్తా కృష్ణా జిల్లాలోని మిల్లర్లపై యజమానుల సంఘం నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది

17 వ తేదీనుండి మిల్లర్లు కార్పొరేషన్‌కు సప్లయిలు మానివేయాలని కార్యావరణ సంఘం సూచించింది.

కార్యావరణ సంఘం సమావేశం 16 వ తేదీ సాయంత్రం రైస్‌మిల్లర్సు అసోసియేషన్ హాలులో జరిగింది.

తిరిగి కార్యావరణ సంఘం అధికార పూర్వకంగా తెలిపేవరకు సప్లయిలు నిలిపివేయాలని సెంటింగులో వున్న యిండెంట్లను నైతం రద్దు చేసుకోవాలని మిల్లర్లకు కార్యావరణ సంఘం సూచించింది.

తమ రాష్ట్రంలోని పట్టణాల్లో రేషనింగ్ ప్రవేశ పెట్టరాదని, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

* *

న్యూజిలాండులో గొప్పచెన్నీస్ ఆటనాడు కామిలియన్ నైట్‌హాల్‌ప్రాయ్ నిన్న పుట్టి చెందారు.

ఫిబ్రవరి మూడో వారంలో జనరల్ ఎన్నికలు

న్యూఢిల్లీ, మే 17

మన దేశంలో నాలుగో జనరల్ ఎన్నికలు 1967 ఫిబ్రవరి మూడవ వారంలో జరగాలని ఎన్నికల కమిషను కార్యాలికంగా నిర్ణయించింది. అయితే తేదీలు ఇంకా నిర్ణయించబడ లేవని న్యాయశాఖ సహాయక మంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ లోక్‌సభలో శ్రీ ఆర్. వి. బేదేసు సమాధానంగా చెప్పేరు.

ఆనాసాగరంవద్ద బస్ ప్రమాదం

15 మందికి పైగా గాయాలు: ఇద్దరికి ప్రమాద స్థితి

జగ్గయ్యపేట, మే 17

నందిగామ జగ్గయ్యపేటలమధ్య ఆనాసాగరంవద్ద ఆర్. టి. సి. బస్‌కు సంభవించిన ప్రమాదంలో ఈరోజు సాయంత్రం సుమారు 15 మంది ప్రయాణీకులు గాయపడ్డారు.

నల్గురికి బలమైన గాయాలు తగిలాయి. యిద్దరి పరిస్థితి ఆందోళన కరంగావుంది.

ఆరేడుగురికి తలపై గాయాలు తగిలాయి, మరో అయిదారుగురికి కాళ్ళు విరిగిపోయాయి, మరో యిద్దరికి చేతులపై దెబ్బలు తగిలాయి.

ఈ ప్రమాదానికి కారణం బస్ కండిషన్‌లో లేకపోవడమేనని తెలుస్తోంది.

ప్రమాదసమయంలో బస్ 20 మైళ్ళదోడు వేగంతోనే నడుస్తున్నదనీ, రోడ్డు పక్కన దగ్గర కొందరు మనుషులు ఎదురుచూడటంతో డ్రైవర్ వారిని తప్పించి ప్రక్కనా పోనీయబోయి వారికి యిష్టంలేక ఈప్రమాదం జరిగిందని మా ఏలేకరి రాస్తున్నారు.

అంతర్జాతీయ పరిణామాల చర్చకే అగ్రనాయక సభ

భారతదేశాని కిరుగు పొరుగులతో గల తగవుల చర్చ దానిలో సముచితం కాదని విదేశాంగమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 17

తటస్థ రాజ్యత్రయ అగ్రనాయక సమావేశం వుద్దేశం ప్రపంచ రాజకీయ పరిణామాలమీద అభిప్రాయ వినిమయమేనని, అల్లాంటి సభలలో భారతదేశానికి ఇరుగుపొరుగులతో గల తగవులను చర్చించబోవడం ఉచితం కాకపోవచ్చుననీ నేడు లోక్‌సభలో శ్రీ స్వరణ్‌సింగ్ ఒక కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానంగా చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి, హార్బల్ టిటో, అధ్యక్షుడు నాజర్‌లతో అగ్రనాయకత్రయ సమావేశం భారతదేశంలో జరగాలనేది తమ కోరికగా బర్మాంగసంత్రి స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు. ముగ్గురికీ అనుకూలమైన ప్రదేశాన్నీ, కాలాన్నీ నిర్ణయించే ఉండరై దౌత్య సంప్రదింపులు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

శ్రీ యస్ పాల్‌సింగ్ మొదలగువారు ప్రతిపాదించిన కాల్ ఎటెన్షన్ తీర్మానానికి సమాధానంగా ఆయన ఇల్లా చెప్పారు.

"దర్శనీయాంశాలు నిర్దిష్టంగా నిర్ణయించబడలేదు. పాకిస్తానుతోనూ, చైనాతోనూ భారతదేశానికిగల తగవులను అనధికారంగా చర్చించడం సముచితంకాదు. కొందరు ప్రతిపాదనలను తిరగతోడే ప్రయత్నం కూడా అక్కడ జరుగుతుందనుకోను.

"అంతర్జాతీయ సమస్యలను చర్చించే ఉండుకే అ మాదిరి సమావేశాలు జరుగుతాయి."

"వియత్నామ్, కాశ్మీర్ సమస్యలు అక్కడ చర్చకు వస్తాయంటూ కొన్ని పత్రికలు వ్రాసింది చూశాను. అవి పట్టి పూసలు మాత్రమే. ఆ సమావేశంలో శాంతిభద్రతల్ని బలపరచడానికే భారత్ కృషిచేసిన. తన జాతీయప్రయోజనాలను నష్టకరంగా వ్యవహరించడు."

"ఇండియా, బల్గేరియా, యుగోస్లావియాలు ఒకే విధమయిన దృక్పథాన్ని కలిగివున్నాయి. ఈ సమావేశం ఆ దేశాల మధ్య సామరస్యాన్ని దృఢపరుస్తుంది. ప్రపంచ వ్యవహారాలు దాదా క్లిష్టంగావున్న ఈ దశలో శాంతిని, స్వాతంత్ర్యాన్ని, తటస్థతను బలపరచే శక్తులను అది తోడ్పడుతుంది. ఈ మూడు ప్రభుత్వాల మధ్య సంప్రదింపులు జరిగినాక, ఆ ప్రభుత్వాధినేతల సమావేశం ఉపయోగకరంగా వుంటుందని భావించడమైంది. బల్గేరియా యుగోస్లావియాలు నిజంగానే తటస్థరాజ్యాలు.

లౌకిక విధానం కూడదట

హిందూ మహాసభ ఎన్నికల ప్రణాళిక

గ్వాలియర్, మే 18

అఖిలభారత హిందూ మహాసభ నేటినాటి సమావేశంలో తన ఎన్నికల ప్రణాళికను రూపొందించింది.

ఈ ప్రణాళికలో లౌకికవిధాన నిరాకరణ, హిందూ రాజ్యస్థాపన, గోవధ నిషేధం అఖండ హిందూస్థాన్ పునః స్థాపన ప్రభుత్వ పెట్టుబడిదారీ విధాన రద్దు, కంట్రోళ్ళ ద్వారా పరిశ్రమలు సామాన్య వ్యాపారంలో ప్రభుత్వ జోక్యం రద్దు మొదలైన వాటిని తన ప్రణాళికలో పేర్కొంటుంది.

అధికారపార్టీ అనుసరిస్తున్న మూల అధిక విధానాలలోనే లోపముందని ఆందోళన పరో తీర్మానంలో తెలిపారు.

విదేశాలనుంచి ఆహారధాన్యాలను విరివిగా తెచ్చుకొనటం దేశగౌరవమర్యాదలను కించపరుస్తుందని పరో తీర్మానంలో ప్రభుత్వ విధానాన్ని విమర్శించారు.

అగ్నిబాధితులకు పూర్ణా పిక్చర్సువారి సహాయం

విజయవాడ, మే 18

విజయవాడలో యిటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు పూర్ణా పిక్చర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి. కామరాజు రు. 1,116 లు ఒక చెక్కు జిల్లా కలెక్టరుకు పంపారు.

బంగారు కంట్రోలు ఉత్తర్వునుపూర్తిగా రద్దు చేయాలి

బంగారు వర్తకుల సదస్సు విజ్ఞప్తి

బొంబాయి, మే 17

బంగారు కంట్రోలు ఉత్తర్వును పూర్తిగా రద్దు చేయాలని, వాస్తవమైన, ఆచరణ సాధ్యమైన బంగారు విధానాన్ని రూపొందించాలని నే దిక్కడ అఖిలభారత వెండి, బంగారు వర్తకుల అసోసియేషన్ బంగారు కంట్రోలు పై యేర్పాటుచేసిన సదస్సు కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఈ సదస్సును పార్లమెంటు సభ్యులు శ్రీ దాజూభాయ్ చివాయ్ ప్రారంభించారు.

డాంగే నివేదిక

(1 వ పేజీ తరువాయి)

శాసించే అదనాలు కల్పించవలసిందే తప్పనిసరి ఫలితమే ఆర్థిక సంక్షోభం అని ఆయన చెప్పారు.

దేశాన్ని అమ్మివేసే పాలకవర్గ విధానాలను ప్రతిఘటించేందుకు ప్రజలూ, ప్రజాతంత్ర పార్టీలూ, సంస్థలూ, సమరశీలతతో సమైక్యంగా రంగంలోకి రావాలి, అలా చేస్తేనే దేశాన్ని రక్షించుకోగలం. కార్మిక ఉద్యమానికీ, కార్మికోద్యమ బక్కతనూ యీ కర్తవ్య నిర్వహణలో మహత్తరమైన పాత్ర వుంది.

గుత్తపెట్టుబడులపై పోరాటం

దేశ ఆర్థిక వ్యవస్థలో పాతుకుపోయిన గుత్త పెట్టుబడిదారీ సంస్థలను ప్రజలుకొట్టేందుకు, దేశంలో స్వావలంబన సాధించేందుకు కార్మికవర్గం పోరాడాలి. అమెరికా వాడు యితర పెట్టుబడిదారీ దేశాలవారూ, తాముచేసే సహాయాన్ని నిలిపివేసి, దిగ్బంధనఆర్థిక చేయడంద్వారా అమలుచేసే అర్థికసంగంపోతుగుబాటులాంటిదేనెచ్చిపుచ్చ దేశాన్ని కబళించాలని కుట్రలు పన్నుతున్నారు. అని ఆయన వివరించారు.

కార్మికుల స్థితిగతులు

జాతీయాదాయం, పారిశ్రామికోత్పత్తి, శ్రామిక ఉత్పాదకశక్తి అన్నీ పెరిగాయి. అయితే శ్రామిక ప్రజల నిజ ఆదాయాలు మాత్రం చాటికి అనుగుణంగా, తగినంతగా పెరగలేదు.

ఇకముందు గుత్తపెట్టుబడిదారీ వర్గాలు, శ్రామికప్రజల వేతనాలపైనా, కనుపుకత్వంపైనా, దోపిడులపైనా పెద్దపెట్టున దాడిచేయబోతున్నాయనటం నిస్సందేహం. కార్మికులు, వారి స్వంత రాజకీయాలు యేమైనా వారి సంఘాలు యే కేంద్రసంస్థలకు అనుబంధించబడి వున్నప్పటికీ, తమ జీవితాలు మరింతగా దిగువనిల్లిపోకుండా రక్షించుకొనే దిశలో, వున్న పరిస్థితిని మెరుగు పర్చుకొనేటందుకు యీ దాడిని తిప్పికొట్టేటందుకు, ఐక్యం కావలసి వుంది. అని శ్రీ డాంగే హెచ్చరించారు.

సోవియట్ సందేశం

'వర్తమాన స్వాతంత్ర్యాన్ని వ్యతిరేక, ప్రమాదాంత ఉన్మాదంలో మేమూ, మీ శ్రేణికోసే వున్నాం.' అంటూ సోవియట్ కార్మిక సంఘం కేంద్ర సమితి పంపిన సందేశాన్ని, ఆ దేశ ప్రతినిధివర్గ నాయకుడు గుసినేవ్ సుదీర్ఘ హర్షధ్వానాల మధ్య సభలో చదివి వినిపించారు.

ఆఫ్రో-ఆసియా ఆర్థిక సహకారం 5 వ సమావేశం

జరపాలని భారత ప్రతినిధివర్గం ప్రతిపాదన

కాయిరో, మే 17

ఆఫ్రో-ఆసియా ఆర్థిక సహకార 5 వ సమావేశం జరపాలన్న ప్రతిపాదనను భారత ప్రతినిధివర్గం నేడిక్కడ చేసింది.

ఆఫ్రో - ఆసియా అభివృద్ధికి సంబంధించిన సమస్యలను పరిశీలించడానికి వివిధ దేశాల నిపుణుల బృందాలు యిక్కడ జరుపుతున్న సమావేశంలో ఈ ప్రతిపాదన చేయబడింది.

భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ బన్సాల్ ఈ సమావేశంలో మాట్లాడుతూ ఆఫ్రికా ఆసియా దేశాలు విస్తారమైన పుడి సమస్యలు, మానవశక్తి కలిగివున్న దేశాలని, ఈ దేశాల ప్రజల అభ్యున్నత్తాహంలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నారని చెప్పారు.

నేటి సమావేశానికి పాకిస్తాన్ ప్రతినిధి వర్గ సభ్యుడు అధ్యక్షత వహించారు ఇది నిన్న ప్రారంభమయింది.

చిత్త తీర్మానాలు తయారు చేయటానికి రచనా ఐదు కమిటీలు ఏర్పాటు చేశారు.

మే 19 వ తేదీతో ముగిసే ఈ సమావేశంలో భారత దేశం ఇండోనేషియా, జపాన్, మంగోలియా, చైనా, పాకిస్తాన్ తదితర ఇరవై దేశాలు పాల్గొంటున్నాయి.

మొన్న సాయంత్రం టిట్యం బ్లాక్ హీత్రోలో అమ్ముబడున్నందుకు హైదరాబాదు మీరం జిల్లాలో ఒక పర్తకుని అరెస్టు చేశారు.

సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో అభ్యుదయ శక్తుల సమైక్యత

అరబ్ రిపబ్లిక్ నేషనల్ అసెంబ్లీలో కొసిగిన్ విజ్ఞప్తి

కైరో, మే 17

సామ్రాజ్య వాదానికి, దాని పుత్రులను వ్యతిరేకంగా పోరాటం సమర్థవంతానికి ప్రపంచంలోని అభ్యుదయకర శక్తులు, విముక్తి ఉద్యమాలు ఐక్యం కావాలని నేడు సోవియట్ ప్రధాని కొసిగిన్ పిలుపిచ్చారు.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ జాతీయ అసెంబ్లీలో ఆయన ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

సామ్రాజ్యవాదం వినాశకర ప్రయత్నాలను అడ్డుకునేటానికి అన్ని అభ్యుదయకర, విముక్తి శక్తులు ఐక్యంగా నిలబడి పోరాడాలని ఆయన పేర్కొన్నారు. వారి పుత్రులను ఒడించేందుకు యీ శక్తులు ఒకటిగా నిలబడాలని ఆయన చెప్పారు.

అరబ్ రిపబ్లిక్ స్వతంత్ర అభివృద్ధి విధానాన్ని ఆయన అభినందించారు. అనియాలో భారతదేశం మాదిరిగా, ఆఫ్రికా, మధ్య ఆసియాలో అరబ్ రిపబ్లిక్ శాంతి శక్తి అని ఆయన తెలిపారు.

యెమెన్‌తోసహా దేశంలోను, అంతర్జాతీయంగానూ నాజర్ అనుసరిస్తున్న విధానాలను సోవియట్ పూర్తి తోడ్పాటు వుంటుందని కొసిగిన్ హామీ యిచ్చారు.

సోషలిస్టు నిర్మాణాన్ని అనుసరించే అరబ్‌రిపబ్లిక్ విధానాన్ని కొసిగిన్ అభినందించారు.

అరబ్ ఐక్యతను సంఘటిత పరచడానికి నాజర్ చేస్తున్న ప్రయత్నాలను సోవియట్ మనిస్తున్నది. ఈఉద్దేశ్యం సామ్రాజ్యవాదులకు పెద్ద దెబ్బ అని ఆయన తెలిపారు

జెమినీ-9 ప్రయోగం చివరి క్షణంలో రద్దు

కేప్‌కెన్నెడీ, మే 17

ఇద్దరు అంతరిక్ష యాత్రికులతో అమెరికా నేడు ప్రయోగించవలసిన అంతరిక్ష నౌక జెమినీ-9 కార్యక్రమాన్ని చివరి క్షణంలో రద్దుచేశారు.

రెండు నెలల క్రిందట అమెరికా ప్రయోగించిన జెమినీ 8 మానవ సహిత యిన పంగతి పాఠకులకు విదితమే.

ఫతిమా
కాన్‌వెంటుస్కూలు
తణుకు ఫోను 94

పై స్కూలులో మంచి క్రమశిక్షణతో విద్య మొదటిఫారంగతి నుండి మెట్రిక్యులేషనువరకు తెలుగు, ఇంగ్లీషుల లోను బాలబాలికలకు మంచి భోజనవసతులతో జూన్ 6 వ తేదీని తిరిగి ప్రారంభింపబడును.

S. S. L. C., VII Form, P. U. C, B. A. తప్పిన వారికి కూడ మంచి లక్ష్యము ఇవ్వబడును. గత సంవత్సరము 106% విద్యార్థులు ఉత్తీర్ణులైరి. వెంటనే చేరవలెను.

ప్రాస్పెక్టసుకు రు. 1/- ను ప్రిన్సిపాల్‌కు పంపవలెను.

ఇంగ్లీషులో బాగాబోధించగల టీచర్లు, ఒక లెక్కలటీచరు, ఒక తెలుగుకంహిందీపండిట్ కావలయును ప్రిన్సిపాల్‌కు వ్రాయండి.

Dalf
డాల్ఫ్
నల్లులనుబాగుగాచంపును

అయిదుకేన్ల
ప్రాపకముంచుచున్నను

Rc. No. 25694 - D 3 - 60 Dt, 8—5—66

చిట్ పెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ రహదార్లు భవనముల డిపార్టుమెంటు

తక్కిన దుదహరించబడిన విశాఖపట్నంలోని పల్కాపురంలో చేయవలసిన పనులకు నీలుచేసిన పెండర్ల నిర్దిష్టఫారములో శ్రీ కాకినాడ రహదార్లు, భవనముల సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే ది 31—5—66 వ తేదీ మంగళవారము మధ్యాహ్నము 4.00 (I. S. T) గంటలవరకు తీసికొనబడి ఆ రోజుననే తెరవబడును.

పని పేరు	ప్రతిపాదన విలువ రు.	ఇండియన్ స్టాండర్డ్ స్పెషిఫికేషన్స్ లాన్సులో సహా రు.	ఇంజనీర్ ఇన్‌చార్జి వారి అంచనా రు.	పని పూర్తి చేయుకాలము
1. 110 పంచాలతో ఇ.ఎస్.ఐ. ఆస్పత్రిలో వెనుక భాగము ఆర్. సి. ఫ్రేమ్డు స్ట్రక్చర్ బిల్డింగ్ కట్టుట	20,000	25.50	సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆర్. అండ్ బి. సర్కిల్, విశాఖపట్నము - 2	12 మాసములు
2. అసంపూర్తిగా కట్టబడిన మెడికల్ అపీసర్ల, నర్సుల, మరియు సూపర్వైజర్ ఇండ్లు పూర్తిచేయుట	7,500	25.50		6 మాసములు
3. పల్యా పురంలోని 110 బెడ్‌లు కల ఇ. ఎస్. ఐ. ఆస్పత్రి నాల్గవతరగతి ఉద్యోగులకు యిండ్లు కట్టుట	10,056	25.50		12 మాసములు

పెండర్లు పెట్టదలచువారు పనితెలుసుగా సమర్పించబడిన పెండరు షెడ్యూలు స్టాండర్డ్ స్పెషిఫికేషన్స్ లాన్సులోసహా అదనపు సమర్పించబడిన స్పెషిఫికేషన్ ఇంజనీరువారి పేరున Highways III other Remittences; ఖాతాకు డ్రెఫ్టులో వలాను కట్టి సదరు వలానా జత పరచబడిన దరఖాస్తుమీద పెండరు షెడ్యూలు కార్యాలయ రహదార్లు భవనములశాఖ సర్కిలు ఆఫీసులందు 25—5—66 నుండి 30—5—66 వరకు పొందవచ్చును. పెండరు షెడ్యూలు స్టాండర్డ్ స్పెషిఫికేషన్లు వారు చేయబడును. పని పూర్తిచేయు కాలము పని తెలుగు సమర్పించబడినది. పెండర్లు షెడ్యూలు కొనదలచు వారు దరఖాస్తులో తమ కంట్రాక్టు రిజిస్ట్రేషను అర్హతను కాపీ జతపరచవలెను.

2. పెండరు షెడ్యూళ్ళకు దరఖాస్తులు స్వీకరించబడు ఆఖరు తేదీ 30.5.66.

3. 25.5.66 నుండి 30.5.66 వరకు సర్కిల్ ఆఫీసు పనిచేయు టైములలో, గంటలలో పెండరు షెడ్యూళ్ళు యివ్వబడును.

4. పెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడినప్పుడు, రు. 2/- అదనపు ఛార్జీలు అదనంగా చెల్లింపవలయును.

5. పెండర్లు 31.5.66 వ తేదీన తెరవబడును. ఎక్సైజుడుటీ డిపార్టుమెంటు సంబంధించిన వలానా పెండరుతో పాటు పంపవలసిన దొంగ పెండర్లు అంగీకరింపబడవు.

6. ఏ పెండరునైనా అమోదించుట లేదా ఏ కారణము చూపకయే ఏ పెండరునైనా లేదా అన్ని పెండర్లను నిరాకరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీరుకు కలదు.

సం. వై. పద్మనాభన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు.

కావలెను

పేరొందిన మా "హార్డ్‌వేర్" టీస్ అమ్మడానికి ప్రాతినిధ్యము లేనిచోట్ల స్టాకిస్టులు కావలెను. వివరములతో వ్రాయండి.

కాంటినే టీస్ (ఇండియా) ప్రైవేట్. లిమిటెడ్.

గవర్నరుపేట. విజయవాడ-2.

నల్లగొండ మున్సిపాలిటీ ఆఫీసు

Roc No 737/ B 66
తేదీ: 14-5-1966

బహిరంగ ప్రకటన

ఈ క్రింది సంతకముదారుని చే 25-5-1966 సాయంత్రం 3 గంటలకుగాని ఆలోపలగాని కోటలను పట్టుకొనుటలో నేర్పరులైన వారిపద్దనుండి కొటేషన్లు కోరబడు చున్నవి. 250 కోటలను (ఎనుపు) నల్లగొండ పట్టణంలో పట్టుకొని 66 మైళ్ళ దూరమున్న అడవిలోనికి చేరుటయిలి. కొటేషన్లతో యిచ్చేటప్పు కోటలు పెట్టెలు మొదలైన వాటిఖరీదులూడ కలుపుకొని యివ్వాలి.

కె. బద్రీనారాయణ,
మున్సిపల్ సెక్రటరీ
నల్లగొండ మున్సిపాలిటీ. నల్లగొండ.

తెనాలి సభల్లో వ్యక్తమైన కాంగ్రెసు ముఠా తగవులు

చీరాలలో కాంగ్రెసు అధ్యక్షునికి రెండు పోటీ ఆహ్వాన సంఘాలు

(విశాలాంధ్ర విలేకరి)

తెనాలి, మే 18

ఏ మైదానం తెనాలిలో శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ గుంటూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా సెప్టెంబర్‌ద్వాంపు స్వర్ణోత్సవాల సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డికి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగార్లకు తలపెట్టిన ఘనసన్మానాలు జయప్రదమగా ముగిశాయి.

ఈ సన్మానం కార్యక్రమాలను పరిశీలిస్తే, గుంటూరుజిల్లాలో కాంగ్రెస్ ముఠాల పోరికలు తీవ్రరూపం దరించే సూచనలు కన్పిస్తాయి.

తెనాలి అసెంబ్లీ స్థానానికి పోటీ

అలపాటి వెంకట్రావయ్య అనువరులో శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ అగ్రగణ్యుడిగా పరిగణింపబడుతున్నారు. అందుకోసం తెనాలిలో అలవాటి తన్నాత అలపాటి వారిగా రెడ్డెమ్మను చేయాలని శ్రీ సంజీవరెడ్డి యత్నం. ఆ విధంగా గుంటూరు జిల్లా అంతటా కాకపోయినా, తెనాలిలోనైనా తన కొక ముఠాను ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరిక.

అయితే అలపాటి బ్రతికి ఉన్నప్పటినుంచి అయనకు ప్రత్యర్థిగా వుంటూ వచ్చిన శ్రీ నన్నపనేని వెంకట్రావు, ఇప్పుడు శ్రీ రమణ రామయ్య, శ్రీ సంజీవయ్య, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగార్ల ముఠాలో కలిసి తెనాలిలో తన బలాన్ని పెంచుకుంటున్నారు.

ఇటీవల కేంద్ర మంత్రి శ్రీ సంజీవయ్యను పెద్ద ఎత్తున సన్మానం చేసి, తెనాలి అసెంబ్లీ సీటును తనకు ఇప్పించ వలసిందిగా కోరినట్లు తెలుస్తున్నది.

ఇందులో పోటీగల శ్రీ రెడ్డెమ్మ శ్రీ సంజీవరెడ్డిని పిలించి పెద్దఎత్తున సన్మానం జరిపారు. తెనాలి సీటుకై వారు మరా ప్రయత్నిస్తున్నారు.

తెనాలి అసెంబ్లీ స్థానానికి కాంగ్రెసు టిక్కెట్టు ఎవరికిచ్చినా తమకే వస్తుందని శ్రీ నన్నపనేని, శ్రీ రెడ్డెమ్మ గారలు అనుకుంటున్నారు. వీరిద్దరిలో ఒకరికి ఇక్కడ కాంగ్రెస్ టిక్కెట్టు ఇచ్చినా రెండవ వారు కాంగ్రెసు ప్రత్యర్థులతో కలసి కాంగ్రెసు అభ్యర్థిని తప్పకుండా ఓడిస్తారని ఇక్కడ అనుకుంటున్నారు.

మద్గిరాల, వేమూరుల నియోజక వర్గాలు

తెనాలి అసెంబ్లీ స్థానం కథ ఇలావుంటే, తెనాలి తాలూకాలోని మద్గిరాల, వేమూరు నియోజకవర్గాల విషయం మరా అసక్తి దాయకంగానే వుంది. మద్గిరాల నియోజక వర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య నిర్ణయింపబడవచ్చునని తెలుస్తున్నది. అలా జరిగితే పక్షంలో శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణముఠా తన బలాన్నంతా హత్తగట్టుకొని శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యకు ఓడించటానికి ఇప్పటినుంచే తయారవుతున్నట్లు తెలుస్తున్నది.

ఇక వేమూరు నియోజక వర్గం ఈ నియోజకవర్గంలో స్వతంత్రపార్టీ అభ్యర్థిగా శ్రీ యక్షపల్లి వెంకట్రావు పోటీ చేయటానికి నిర్ణయమైందని వార్తలు తెలుస్తున్నది. ఇటీవల బైఎలక్షన్లో శ్రీ యక్షపల్లి వెంకట్రావు కాంగ్రెస్ అభ్యర్థిచే కొద్ది ఓట్ల తేడాతో ఓడింపబడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి తరపున డబ్బును నీళ్ళ ప్రాయంగా ఖర్చు పెట్టిన శ్రీ అలపాటి మరణంతో వేమూరులో కాంగ్రెస్ అభ్యర్థి యీ సారి గెల్వటం దుస్సాధ్య మంటున్నారు. యీ నియోజక వర్గంలో గుంటూరు జిల్లాబోర్డు చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావును పోటీ చేయవలసిందిగా కొందరు అడిగారని, ఆయన నిరాకరించినట్లు తెలుస్తున్నది. ఒకసారి సత్తెనపల్లిలో శ్రీ వాపలాలచేతిలో ఓడింపబడిన శ్రీ మేడూరి వేమూరువచ్చి మరల ఓడిపోవటానికి సిద్ధంగా లేనట్లు తెలుస్తున్నది. వేమూరి నియోజకవర్గానికి మరల శ్రీ కల్లూరి చంద్రమౌళినే తీసుకోవటానికి ప్రయత్నం జరుగవచ్చునని, శ్రీ చంద్రమౌళిగారు మరా మొదట్లో కొంచెం బెట్టుచేసినా తిరిగి ఎన్నికలు గోదాలోకి ప్రవేశించే అవకాశం మరా కలదని కొందరు అంటున్నారు. ఏదైనా తగ్గారి వేమూరులో కాంగ్రెస్ ఓటమి తప్పదనే అభిప్రాయం వ్యక్తమౌతున్నది. అందువల్ల శ్రీ నన్నపనేని రెడ్డెమ్మను వేమూరు పంపాలని ప్రయత్నించే, శ్రీ రెడ్డెమ్మ, వేమూరులో నన్నపనేని ఓటమి చూడాలని అనుకుంటున్నట్లు తెలుస్తున్నది.

చీరాలలో పోటీ ఆహ్వాన సంఘాలు

తెనాలి తాలూకాలో కాంగ్రెస్ ముఠా తగాదా ఇలావుంటే, కాంగ్రెస్ అధ్యక్షుని ఆహ్వానించేందుకు చీరాలలో రెండు పోటీ ఆహ్వానసంఘాలు ఏర్పడాయి. శ్రీ సంజీవయ్య, శ్రీ రఘునాథయ్యగార్ల ఆతిథ్యంలో శ్రీ ప్రగడ కోటయ్య ఆంధ్రరత్న భవనమును శంకుస్థాపన అంటూ ఒక కార్యక్రమాన్ని తలపెట్టారు. చీరాల ఎడల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. సి. రాజారావెడ్డి నాయకత్వాన మరొక ఆహ్వాన సంఘం ఏర్పడి బహిరంగ సభ, కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు.

సంజీవయ్య, రఘునాథయ్యల మనిషే రామారావ్ అని ప్రజలు ఎక్కడ అనుకొని పోతారో, అనే భయంతో శ్రీ బ్రహ్మానందరెడ్డి సంజీవరెడ్డిగార్ల అనువరుడైన శ్రీ రొంటాల నారాయణరెడ్డి హస్తవుపిగా ఈ పోటీ ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారట. మొత్తంమీద ఉభయపక్షాలు శ్రీ రామారావ్, తమ వాడంటే, తమవాడని చెప్పుకుంటూ, తమ తమ వాదనలను నిరూపించుకునేందుకు ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది.

సంజీవరెడ్డి 'పథకం'

స్థానిక కాంగ్రెస్ వాదుల దుష్కృతులటలు యిలా వుంటే, రాష్ట్ర స్థాయిలో శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డికి స్నేహ కలహం లేనిది కాంగ్రెస్ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. శ్రీ సంజీవరెడ్డి బహిరంగంగా శ్రీ ఎ. సి. ని వ్యతిరేకిస్తున్నట్లు కన్పడుతున్నా, ఇది లాలూచీ పద్ధతేనని, బాటు మాటుగా శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిని బలపరచటానికి శ్రీ సంజీవరెడ్డి కృషిసల్పుతున్నారని అనుకుంటున్నారు.

తన తన దన్నువల్ల శ్రీ సంజీవరెడ్డి బహుళార్థ ప్రయోజనాలు సాధింపవలసిగారని వీరి కథనం. శ్రీ ఎ. సి. ని బలపరచటంద్వారా, పరోక్షంగా శ్రీ రఘునాథయ్య, శ్రీ సంజీవయ్యల గ్రూపును దెబ్బతీయవచ్చునని, ఆ గ్రూపుకు శ్రీ ఎ. సి. యే నాయకత్వం వహిస్తాడు గనుక, తనకు ఆ గ్రూపు పట్ల కొంత పట్టువుంటుందని శ్రీ సంజీవరెడ్డి ఆలోచన అని వీరు చెబుతున్నారు. అంతే గాకుండా శ్రీ ఎ. సి. ముఠా బలాన్ని చూసి, శ్రీ బ్రహ్మానందరెడ్డిని అదుపులో ఉంచుకోవచ్చునని కూడా శ్రీ సంజీవరెడ్డి తలంచినట్లు కొన్ని వర్గాలు కొన్ని చెబుతున్నాయి.

సుబ్బారెడ్డి రాజీనామా

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నెలూరు జిల్లాలో శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డికి వ్యతిరేకంగా మంత్రి చెంచు రామానాయుడు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరరెడ్డిగారలతో ఒక బలమైన ముఠాను ఏర్పరచటంతో శ్రీ ఎ. సి. మరా బ్రహ్మానందరెడ్డి స్వంత జిల్లాయైన గుంటూరులో తన ముఠాను ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు తెలుస్తున్నది. అటు పనిలో ఇటీవల తెనాలిలోని ఇరుపక్షాల కాంగ్రెస్ నాయకులను హైదరాబాద్‌కు పిలించి "నాకు మీరు యీన్ని ఎందుకివ్వరాదు" అని అన్నారట. తమకు ఏదైనా పనులు కావాలంటే మాటి మాటికి నెల్లూరు, హైదరాబాద్ ఏమగెత్తరేము కనుక మాకు స్థానికంగా ఒక నాయకుణ్ణి చూడండి. అనాకుపనిద్వారా మాపనులు చేసుకుంటాం అని తెనాలి కాంగ్రెస్ నాయకులు అన్నారట. అందుపై శ్రీ నన్నపనేనికీ, శ్రీ రెడ్డెమ్మకు, రాజీనామా చేయాలని శ్రీ సుబ్బారెడ్డి ప్రయత్నించినట్లు. కాగా ప్రయత్నం విఫలమైనట్లు తెలుస్తున్నది.

బ్యాంకు స్వర్ణోత్సవాలా? ఆలపాటి వర్ధంతి ఉత్సవాలా?

తెనాలిలో జరిగిన రెండురోజుల కార్యక్రమాల్లో ప్రతిరోజూ ఆలపాటి చిత్రపటాన్ని ఉన్నిక్కరించటం. ఆలపాటిని అవమానం పొగడటం చూసి, ఒకాయన 'ఇది బ్యాంకు స్వర్ణోత్సవ సందర్భంగా ఏర్పాటుచేయబడిన కార్యక్రమాలా? లేక ఆలపాటి వర్ధంతి ఉత్సవాలా?' అనే సందేహాన్ని వెలిబుచ్చారు.

ఆలపాటి వేమన్న. ఆలపాటి ముఠా సంతతిని, తన చేతుల్లో పుంచుకొని, అవసరమయితే బ్రహ్మానందరెడ్డికి వ్యతిరేకంగా ప్రయోగించాలని శ్రీ సంజీవరెడ్డి యోచిస్తున్నట్లు ఇక్కడ చెబుతున్నారు. ఆ కారణంగా ఈ కార్యక్రమానికల్లా ముఖ్యమంత్రి పెద్దగా ఉత్సాహాన్ని ప్రదర్శించలేదని, 16 వ తేదీ రాత్రి తెనాలినుంచి బయలుదేరి హైదరాబాద్‌కు వెళ్ళారని ఇక్కడవారు తెలుస్తున్నారు.

ధన్‌బాద్ వద్ద బొగ్గుగని ప్రమాదంలో 8 మంది మృతి

ధన్‌బాద్, మే 17

ఇక్కడకు సుమారు 13 మైళ్ళ దూరంలో గల ఒక బొగ్గుగనిలో నేడు జరిగిన ప్రమాదంలో 8 మంది కార్మికులు మరణించారు. ఐదుగురు గాయపడ్డారు.

గాయపడినవారిలో ఒకరు పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

గనిలో కార్మికులు పనిచేస్తూ వుండగా, గని పైకప్పు హఠాత్తుగా కుప్పకూలి ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తున్నది.

శ్రీదేవి ప్రొడక్షన్స్‌వారి

7 పరమానందయ్య శిష్యులకథ

రచన: సదాశివబ్రహ్మం | పాటలు: సి.నాగేశ్వరరావు | మాటలు: బి.గోపాలరావు | కళి: వాలి

వచ్చే వారం | దర్శకత్వం: సి.పుల్లయ్య | సంగీతం: ఘంటసాల | నిర్మాత: తోటసుబ్బారావు

వర్తమాన పరిణామాలకు మార్గదర్శిని

1. వర్తమాన వైరుధ్యాలు. చోదక శక్తులు — పేజీలు 36 — రు. 0-20
2. చరిత్ర చేర్పిన గుణపాఠాలు — 44 — 0-20
3. మార్క్సిజం-లెనినిజం-కమ్యూనిస్టుపార్టీ ఐక్యత — 25 — 0-20

పోస్టేజి అదనం - ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్

ADMARK

మార్పిన్

నేడే చూడండి!

అరుణాచలం స్టూడియోస్‌వారి

మంగళసూత్రం

నిర్మాత, దర్శకత్వం. పి.కె.వేలన్

సంగీతం. టి.చలపతిరావు. మాటలు. కె.R. పిన్నిపెట్టి.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ నాగేశ్వరరావు, స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్, విజయవాడ-4. ప్రధాన సంపాదకులు ఏటుకూరు బలరామమూర్తి.